


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 28 జనవరి 2026 | 13 పేజీలు




# నేటి నుండి మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ప్రారంభం

- నేడు గద్దెపై కొలువుతీరనున్న సారలమ్మ
- గురువారం గద్దెపైకి రానున్న సమ్మక్క తల్లి
- శుక్రవారం మొక్కలు చెల్లింపులు
- శనివారం వన ప్రవేశంతో జాతర పూర్తి
- తెలంగాణ కుంభమేళకు తరలివస్తున్న కోట్లాది భక్తులు
- జనవరి 28 నుంచి 31 వరకు వైభవంగా మహాజాతర
- గ్రామాల్లోనూ సమ్మక్క-సారలమ్మ జాతర సందడి




**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

నేటి నుంచి ప్రపంచ ప్రఖ్యాత మేడారం సమ్మక్క--సారలమ్మ మహాజాతర ప్రారంభమవుతుంది. ఆదివాసీ సంస్కృతి, త్యాగపరంపరలకు ప్రతీకగా నిలిచిన ఈ మహాజాతర జనవరి 28 నుంచి 31 వరకు వైభవంగా జరగనుంది. మొదటి రోజున కన్నెపల్లి నుంచి సారలమ్మ ప్రతిరూపమైన కుంకుమ భరిణెను మేడారం గద్దెలకు తీసుకురావడంతో జాతర అధికారికంగా ప్రారంభమవుతుంది. రెండో రోజున చిలకలగుట్ట అటవీ ప్రాంతం నుంచి సమ్మక్క ప్రతిరూపాన్ని గద్దెలపైకి తీసుకురావడం జాతరలో అత్యంత ప్రధాన ఘట్టంగా భావిస్తారు. ఈ ఘట్టాన్ని తిలకించేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.

2లో





# మోగిన మున్సిపల్ నగారా..

## - మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 రెండో సాధారణ ఎన్నికల షెడ్యూల్?ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. ఈ మేరకు నామినేషన్ల నుంచి ఓట్ల లెక్కింపు వరకు కీలక తేదీలను ప్రకటించింది.

**ముఖ్య తేదీలు ఇవే:**

**ఎన్నికల నోటిఫికేషన్ జారీ:** 28-01-2026 (బుధవారం)

**నామినేషన్ల స్వీకరణ:** 28-01-2026 నుండి ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు

**నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ:** 30-01-2026 (శుక్రవారం) సా.5.00 గంటల వరకు

**నామినేషన్ల పరిశీలన:** 31-01-2026 (శనివారం) ఉదయం 11.00 గంటల నుంచి

**చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా:** 31-01-2026

**నామినేషన్ తిరస్కరణపై అప్పీల్:** 01-02-2026 (ఆదివారం) సా.5.00 గంటల వరకు

**అప్పీల్స్ పరిష్కారం:** 02-02-2026 (సోమవారం)

**నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ:** 03-02-2026 (మంగళవారం) సా.3.00 గంటల వరకు

**తుది అభ్యర్థుల జాబితా విడుదల:** 03-02-2026

**పోలింగ్ తేదీ:** 11-02-2026 (బుధవారం) ఉదయం 7.00 నుంచి సాయంత్రం 5.00 వరకు

**రీ-పోల్ (అవసరమైతే):** 12-02-2026 (గురువారం)

**ఓట్ల లెక్కింపు:** 13-02-2026 (శుక్రవారం) ఉదయం 8.00 గంటల నుంచి

**ఫలితాల ప్రకటన:** ఓట్ల లెక్కింపు పూర్తైన వెంటనే ఈ షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని విడుదల చేశారు.

### రాజన్న సాక్షిగా చెబుతున్నా..

2లో

# వేములవాడ అభివృద్ధి మా బాధ్యత

## - రాష్ట్ర రవాణా, బీ.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య/వేములవాడ**



# రెండేళ్లలో కరీంనగర్‌కు అభివృద్ధి శూన్యం



## - మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**సూర్య కరీంనగర్**

2లో




# పెద్దకర్మ

తేది : 28-01-2026 బుధవారం రోజున

మంచికి మారుపేరు కల్మషమెరుగని నిండు మనసుతో చిరునవ్వే ఆభరణంగా...మీరు మాతో పంచుకున్న ప్రేమాభిమానాలు మాకెన్నటికి చెరగని జ్ఞాపకాలు...మీరు మమ్ము విడిచిపోయినను మీ జ్ఞాపకాలు మావెన్నంటే ఉంటాయి.దివికెగిసిన మీ పవిత్రాత్మకు శాంతి చేకూర్చాలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ శోకతప్త హృదయాలతో...

కీ॥శే॥ బాలే శివప్రసాద్ గారు

మరణం: 18-01-2026

సూర్య కరీంనగర్ యూనిట్

## నేటి నుండి మేడారం సమ్మక్క-సారలమ్మ

# మహాజాతర ప్రారంభం

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

మూడో రోజున భక్తులు అమ్మవార్లను దర్శించుకుని తమ శక్తికొద్దీ బెల్లం (బంగారం) రూపంలో మొక్కులు చెల్లించుకుంటారు. ఆదివాసీల సంప్రదాయం ప్రకారం అమ్మవార్లకు బెల్లం సమర్పించడం ప్రత్యేక విశేషంగా నిలుస్తోంది. చివరి రోజున సమ్మక్క-సారలమ్మలు వనప్రవేశం చేయడంతో మహాజాతర ముగుస్తుంది. ఈ జాతరకు ప్రతి రెండేళ్లకోసారి కోట్లాది మంది భక్తులు హాజరవుతుండటంతో మేడారం అడవులు ఆధ్యాత్మిక సందడితో మారుమోగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతరకు అన్ని ఏర్పాట్లు చేసింది. భక్తులకు తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ వంటి ఏర్పాట్లు చేపట్టింది. అమ్మవార్లపై ఉన్న అపార విశ్వాసం, ఆదివాసీ గిరిజనుల త్యాగగాథల స్మృతితో మేడారం మహాజాతర తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక గర్వంగా నిలుస్తోంది.

**- గ్రామాల్లోనూ సమ్మక్క--సారలమ్మ జాతర సందడి**



మేడారం మహాజాతరతో పాటు జిల్లా నలుమూలల గ్రామాల్లో కూడా సమ్మక్క--సారలమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మేడారం వెళ్లలేని భక్తుల కోసం అనేక గ్రామాల్లో సంప్రదాయబద్ధంగా సమ్మక్క--సారలమ్మ గద్దెలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు, ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. స్థానికంగా ప్రతిష్ఠించిన అమ్మవార్లను దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకోవడం జిల్లావ్యాప్తంగా కనిపిస్తోంది. గ్రామాల్లో కుంకుమ భరిణెల ప్రతిష్ఠ, పసుపు--కుంకుమలతో ప్రత్యేక పూజలు, బెల్లం నైవేద్యం సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. మహిళలు భక్తిగీతాలు పాడుతూ అమ్మవార్లను స్మరించుకుంటూ గద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కొన్నిచోట్ల ఆదివాసీ సంప్రదాయం ప్రకారం డోలు, తుడుములు మోగిస్తూ నృత్యాలు నిర్వహించగా, మరికొన్ని గ్రామాల్లో అన్నదానం, ప్రసాద పంపిణీ చేపట్టారు. "అమ్మవారు మేడారంలోనే కాదు... మా ఊళ్లోనూ ఉంటారు" అనే విశ్వాసంతో గ్రామగ్రామాన జాతరలు నిర్వహించబడుతున్నాయి. ఈ విధంగా మేడారం మహాజాతరతో పాటు జిల్లా స్థాయిలో జరుగుతున్న స్థానిక జాతరలు సమ్మక్క--సారలమ్మ ఆరాధనను ప్రతి గడపకు చేరుస్తున్నాయి. మేడారం జాతర ఒక ప్రాంతీయ పండుగగా కాకుండా సమస్త తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక మహోత్సవంగా రూపాంతరం చెందిందని భక్తులు అభిప్రాయపడుతున్నారు.

# రాజన్న సాక్షిగా చెబుతున్నా.. వేములవాడ అభివృద్ధి మా బాధ్యత

**- పదేళ్లలో రాని 'అమృత్'.. ఇప్పుడెలా వస్తుంది? - జిల్లాల రద్దు లేదు.. కేవలం హద్దుల మార్పే!**

**- హుస్నాబాద్‌ను మళ్ళీ కరీంనగర్‌లో కలుపుతాం - బీఆర్ఎస్ డ్రామాలు ఇక సాగవు**

**- రాష్ట్ర రవాణా, బీ.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**సూర్య,వేములవాడ**

రాజన్న సాక్షిగా చెబుతున్న...వేములవాడ అభివృద్ధి మా ప్రభుత్వ బాధ్యత అని రాష్ట్ర రవాణా, బీ.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఆయన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్?తో కలిసి వేములవాడ రాజన్నను దర్శించుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ?రాజన్న ఆశీస్సులతో ప్రజా పాలన సాగుతుందన్నారు. రాష్ట్రంలోని 121 మున్సిపాలిటీలు, 10 కార్పొరేషన్లకు ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్నాయని వెల్లడించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో మా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తోంది అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో చేయలేని పనిని మేము ఏడాదిలోనే చేసి చూపిస్తున్నాం అని ఆయన



పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ వంటి పథకాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ?కేటీఆర్, హరీష్ రావుల తీరుపై మంత్రి మండిపడ్డారు. "ఉప ఎన్నికల్లో, సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయిన వాళ్లు ఇప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. వేములవాడకు అమృత్ పథకం కింద నిధులు తెస్తామని ఇప్పుడు చెబుతున్నారు.. మరి పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు గుర్తుకు రాలేదు?" అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ?హుస్నాబాద్?ను కరీంనగర్?లో కలుపుతాం ?జిల్లాల పునర్విభజనపై వస్తున్న పుకార్లను మంత్రి కొట్టిపారేశారు. జిల్లాల తొలగింపు అనేది ఉండదు. కానీ, గత ప్రభుత్వం బలవంతంగా చేసిన హద్దుల మార్పులను సరిచేస్తాం. మా హుస్నాబాద్?ను బలవంతంగా సిద్దిపేటలో కలిపారు.. దాన్ని మళ్ళీ కరీంనగర్?లో కలిపేందుకు సిట్టింగ్ జడ్జితో కమిటీ వేసి నిర్ణయం తీసుకుంటాం అని స్పష్టం చేశారు. వేములవాడ బస్ స్టేషన్ ఆధునీకరణకు టెండర్లు ప్రక్రియలో ఉన్నాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. 121 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి అన్నారు. రూ. 9 వేల కోట్ల ఉచిత బస్సు ప్రయాణం, నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. వేములవాడ ఆలయ పనులు వేగవంతం, బస్ స్టేషన్ ఆధునీకరణ చేస్తున్నామని తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో వేములవాడకు మహర్దశ

**- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపించాలి - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి దర్శించుకున్నారు. అనంతరందేవాలయం అభివృద్ధిపై సమీక్షించారు. మున్సిపల్ ఎన్నికల్ పై షెడ్యూల్ వచ్చే సమయంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పేదల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందన్నారంకంటోన్మెంట్ ఉప ఎన్నికలు , జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో, సర్పంచ్ ఎన్నికల్లో మీరు ఇచ్చిన ఆశీర్వాదం మున్సిపల్ ఎన్నికల్లో ఉండాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ధార్మిక కార్మిక క్షేత్రం, గత ప్రభుత్వం పెట్టిన పెండింగ్ 250 కోట్లు మా ప్రభుత్వం చెల్లించిందన్నారంకార్మికులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు చెల్లించిందనీ, సిరిసిల్ల జిల్లాలో ఉన్న రెండు మున్సిపాలిటీ లు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కవిత హరీష్ రావు , కేటీఆర్, సంతోష్ రావుపై చేసిన ఆరోపణలు గత ప్రభుత్వంలో అక్రమాలు అవినీతి జరిగిందని చెప్పిందనీ, ఆరోజు కేసీఆర్ పక్కన ఉన్న దెయ్యం సంతోష్ రావు ఈరోజు సిట్ విచారణకు వస్తున్నారన్నారు. కవిత ఆరోపణలపై కేసీఆర్



కుటుంబం సమాధానాలు చెప్పాలన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారనీ, మున్సిపల్ ఎన్నికల్లో దాని ప్రభావం పడి ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలబడతారన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



# రెండేళ్లలో కరీంనగర్‌కు అభివృద్ధి శూన్యం

**- మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగరంలోని 9వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మంగళవారం మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కోతి బొమ్మ చౌరస్తా నుంచి కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించగా, మహిళలు మంగళ హారతులతో గంగులకి ఘన స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడిన గంగుల కమలాకర్... గత రెండేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరీంనగర్ నగరానికి ఒక్క రూపాయి అభివృద్ధి నిధులు కూడా తీసుకురాలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వచ్చిన నిధులతో చేసిన పనులను తమ ఘనతగా చెప్పుకుంటూ ఫోటోలు దిగుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజపీలకు ఓటేస్తే మళ్లీ 50 ఏళ్ల దరిద్రానికి స్వాగతం పలికినట్టేనన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. మళ్లీ బీఆర్ఎస్?కు అవకాశం ఇస్తే కరీం నగర్‌ను మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగరశాఖ అధ్యక్షులు చల్ల హరి శంకర్, 9వ డివిజన్ అభ్యర్థి జంగిలి లత -- ఐలెందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు మర్రి భావన, సతీష్, దిండిగాల మహేష్, గందె మాధవి--మహేష్, నలువాల రవీందర్, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, మాజీ సుడా డైరెక్టర్ నేతి రవివర్మ, నాయకులు సతీష్, మీడిదొడ్డి నవీన్, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## వినియోగంలోకి మరిన్ని మున్సిపల్ వాహనాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రానున్న వేసవి సందర్భంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకుగాను, చెత్త సేకరణకు అవసరాలకు తగిన విధంగా మరికొన్ని వాహనాలను మున్సిపల్ కార్పొరేషన్ వినియోగంలోకి తెచ్చింది. మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కోర్టు చౌరస్తా వద్ద గల వాటర్ ట్యాంక్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో 35 ట్రాక్టర్లు, 25 ట్రాలీలు, 10 స్వచ్ఛ ఆటోలు, 10 వాటర్ ట్యాంకర్లను వినియోగం లోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎస్. ఈ రాజ్ కుమార్, ఈఈ సంజయ్ కుమార్, డీఈ లచ్చిరెడ్డి, ఏఈ బీమ్ వర్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్ ఎంహెచ్ఓ సుమన్ పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్ల పరిశీలన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లకు, కరీంనగర్ జిల్లా చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులకు, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు, హుజురాబాద్ మున్సిపాలిటీ పరిదిలోని 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నోటిఫికేషన్ ప్రక్రియ ఏర్పాట్లను పరిశీలించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించి డివిజన్ల వారీగా నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. అభ్యర్థులు వచ్చే మార్గం వెళ్లే మార్గం వేరువేరుగా ఉండాలని, నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు.



# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

## - చివరి లబ్ధిదారువరకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం
## - గంభీరావుపేటలో ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి కుట్టు మిషన్లు పంపిణి
## - రాష్ట్ర వక్ఫ్ బోర్డు చెర్మన్ అజ్మాతుల్లా హుస్సేన్

**సూర్య గంభీరావుపేట**

మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని, లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ పేర్కొన్నారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని షాది ఖానా లో ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి జిల్లా మైనారిటీ అధికారి ఎంఏ భారతి తో కలసి ముఖ్య ముఖ్యఅతిథిగా హాజరై 99మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అజ్మాతుల్లా హుస్సేన్ మాట్లాడుతూ... మహిళలు వారి కాళ్ళ మీద వారు నిలబడాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనతో ఈ కుట్టు మిషన్ల పంపిణీకి శ్రీకారం చుట్టారని అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంభీరావుపేట తన స్వంత గ్రామమని, తాను ఇక్కడే పుట్టి పెరిగి విద్యాభ్యాసం చేసి ఈ స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు. గంభీరావుపేట మండలం అభివృద్ధి చేసేందుకు తనవంతు బాధ్యతగా పుట్టిన ఋణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు.




**- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి ముందుకు రావాలి**

రాజకీయాలకు అతీతంగా మండల అభివృద్ధికి అందరూ ఒక కుటుంబంలా ముందుకు రావాలని గ్రామ పంచాయతీ పాలక వర్గాలు, ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులకు పిలుపునిచ్చారు. ఎవరైనా ఏ వర్గానికి చెందిన వారైనా సహాయం కోసం తనను సంప్రదిస్తే తక్షణమే సహాయం అందిస్తానని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, మత్స్యకారులు సహా కార్పొరేషన్‌లకు సంబంధించిన అవసరాలు ఉంటే కూడా సంప్రదిస్తే మార్గదర్శనం చేస్తానని తెలిపారు.

**- డిగ్రీ కళాశాల ఏర్పాటు**

గతంలో గంభీరావుపేటలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయించిన ఘనత తనదేనని, ఆ తరువాత మండలంలో కేజీ టు పీజీ విద్యాసం స్థలు ఏర్పడినట్లు గుర్తు చేశారు. స్థాని కుల కోరిక మేరకు మరిన్ని వృత్తి విద్యా సంస్థలను తీసుకురావడానికి ప్రయత్ని స్తానన్నారు.

**- పెద్దమ్మ స్టేజి వద్ద ఎక్స్ప్రెస్ బస్ స్టాప్**

ఇటీవల ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి విజ్ఞప్తిపై పెద్దమ్మ స్టేజి వద్ద ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులకు స్టాప్ ఏర్పాటుకు మంత్రి పొన్న ప్రభాకర్‌తో మాట్లాడడం జరిగిందని త్వరలోనే స్టాప్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

**- ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు చర్యలు**

మండల కేంద్రంలో 2 కోట్ల 80 లక్షల వ్యయంతో ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాని, అందరం కలిసి మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని ఎవరికి ఏ అవసరం వచ్చిన తనను సంప్రదిస్తే తన వంతుగా సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ, ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డ్ సభ్యులు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, మాజీ జెడ్పిటిసి మల్లుగారి నర్సయ్య గౌడ్, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.




# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## - అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

వచ్చే నెల ఫిబ్రవరి 25 తేదీ నుంచి మార్చి 16 వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్ లో అదనపు ఎస్పీ డి.చంద్రయ్యతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో



అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ అనుమతించరాదని ఆదేశించారు. వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసే వారికి అన్ని వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్ కుమార్, వైద్య ఆరోగ్య, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లి ప్రభుత్వ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

## - ప్రిన్సిపాల్ అరువ రఘునాథ్

**సూర్య బోయినపల్లి.**

తెలంగాణ మోడల్ స్కూల్ బోయినపల్లి లో ఆరవ తరగతి పదవ తరగతి ప్రవేశ పరీక్ష ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19 న 6వ తరగతి వారికి ఉదయం 10:00 నుంచి 12 గంటల వరకు 7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు అదే రోజున మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఉంటుందని పేర్కొన్నారు.ఆరవ తరగతి ప్రవేశానికి ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతూ ఉండాలని, 7 నుంచి 10 తరగతి వరకు ఖాళీగా ఉన్న వాటిని కూడా భర్తీ చేస్తామన్నారు.మా ప్రత్యేకతలు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ బోర్డుల సహాయంతో విద్యా బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం, అధ్యాపక బృందం, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ సోషల్ ల్యాబ్, మాథ్స్ ల్యాబ్ అటల్ ల్యాబ్, గ్రంథాలయం, విశాలమైన క్రీడా స్థలం, ఉచిత నోట్ బుక్స్ మరియు టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్, పూర్తి ఆంగ్ల మధ్యమంలో ఉత్తమ భోదన, రాష్ట్రస్థాయి ఫలితాలు, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులను తీర్చిదిద్దుట, వృత్తివిద్య కోర్సులు బ్యూటీ అండ్ వెల్నెస్ మరియు ఐ టి & ఐ.టీ.ఇ.ఎస్, ఆర్టీసీ బస్సు సౌకర్యం కలదు. అడ్మిషన్ల కొరకై ఓపెన్ కేటగిరి విద్యార్థులకు 200 రూపాయలు. BC, SC, ST, PHC మరియు EWS విద్యార్థులకు 125 రూపాయలను చెల్లించి telanganams.cgg.gov.in అనే వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగలరు.




# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

**సూర్య చందుర్తి**



గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చందుర్తి సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు అన్నారు. చందుర్తి మండలం ఆశీరెడ్డి పల్లె, తిమ్మాపూర్, నర్సింగాపూర్ గ్రామాల పరిధిలో రైతులలో వోల్టేజ్ సమస్య పరిష్కారం కోసం రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయగా మంగళవారం సెస్డై రెక్టర్ శ్రీనివాసరావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో చందుర్తి మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బొజ్జ మల్లేష్, మరాటి మల్లిక్, కాపీల శంకర్, ఉప సర్పంచులు పూడూరు జీవన్ రెడ్డి, మూల మహేందర్, ఎడ్ల హరీష్, సెస్ ఏడి గంగాధర్, ఏఈ మహేష్, లైన్మెన్ తులసీరామ్, సిబ్బంది శంకరయ్య, కనకయ్య, శివప్రసాద్, నాయకులు ముద్ర కోల వెంకటేశం, రామిడి మల్లయ్య, కాపీల స్వామి, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో ఇటీ వల కొయ్యేటి కనకవ్వ (50) అనే నిరుపేద మహిళ అనారోగ్యంతో మరణించింది. వారి కుటుంబానికి గ్రామ ఉప సర్పంచ్ న్యాత మోహన్ మృతురాలు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం 50 కిలోల బియ్యం, 2000 రూపాయల నగదు అందజేశాడు. తన మానవాత హృదయాన్ని పలువురు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్, గౌరి రాజు, నగరపు దేవేందర్, చిన్నం నర్సయ్య, న్యాత రంజిత్, దుంపేట చంద్రయ్య, అబ్బన వేని శ్రావణ్, కుటుంబ సభ్యులు అనిల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

## - 17వ వార్డు ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన కొండూరి

**సూర్య రాజన్న సిరిసిల్ల**




రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 17వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసింది. మంగళవారం ఈ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి గుండ్లపల్లి నీరజా పూర్ణచందర్ ఎన్నికల కార్యాలయాన్ని మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కొండూరి రవీందర్ రావు మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వార్డు అభివృద్ధిపై పట్టున్న వ్యక్తిగా నీరజా పూర్ణచందర్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

**- ప్రజా సేవలో ముందుంటాం**

మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్ మాట్లాడుతూ గత పదేళ్లుగా తన సతీమణితో కలిసి వార్డులో చేసిన అభివృద్ధి పనులను వివరించారు.వార్డులో ఇప్పటికే 95 శాతం రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేశామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, పెన్షన్లు అందేలా చొరవ తీసుకున్నామని పేర్కొన్నారు.మరోసారి అవకాశం ఇస్తే వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎన్నికల ఇన్చార్జ్ తుల ఉమ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర నాయకులు చీటి నరసింహారావు, మాజీ టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ తదితర నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
జగిత్యాల
బుధవారం 28 జనవరి 2026 

# మున్సిపల్ ఎన్నికలకు అందరు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీలో నిర్వహించనున్న ఎన్నికలకు అధికారులు, రాజకీయ పార్టీలు, మీడియా ప్రజలు ఎన్నికలు సజావుగా సాగేలా సహకరించాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని 5 మున్సిపాలిటీల పరిధిలోని 136 వార్డులకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. జగిత్యాల మున్సిపల్ - 50, ధర్మపురి - 15, రాయికల్ - 12, కోరుట్ల - 33 మెట్‌పెల్లి - 26 ఇందుకు గాను మొత్తం 379 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేశామని అలాగే అవసరం మేరకు పోలింగ్ సిబ్బంది పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలో జరగబోయే రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు అందరు సహకరించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కోరారు. అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు అన్ని రకాలుగా పోలీస్ బందోబస్త్ చేశామని ఎన్నికలు విజయవంతం అయ్యేలా పోలీసు సిబ్బందికి అందరు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఆర్డీవో మధుసూదన్, డిపిఆర్వో పి.నరేష్, కలెక్టరేట్ ఏవో హకిమ్, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రికన్సిలియేషన్‌ను త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్. లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రికన్సిలియేషన్ ను త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్.లత అన్నారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఖరీఫ్ 2025-26 మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న వరి గన్నీ సంచుల రీకన్సిలియేషన్ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించిన వరి గన్నీ సంచుల రీకన్సిలియేషన్ పనులను ఈ నెల జనవరి చివరి నాటి వరకు తప్పనిసరిగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత జిల్లా సహకార అధికారి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులకు స్పష్టమైన సూచనలు ఇస్తూ ఆదేశించారు. ఈ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేదా ఆలస్యం జరగకుండా సంబంధిత శాఖల మధ్య పరస్పర సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా, రాబోయే రబీ 2025-26 మార్కెటింగ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని, వరి కొనుగోళ్లు సజావుగా జరిగేలా అన్ని విభాగాలు సమగ్రంగా సిద్ధంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్, జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, జిల్లా మేనేజర్, పౌర సరఫరాల సంస్థ జితేంద్ర ప్రసాద్, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి జితేందర్ రెడ్డి జిల్లా మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా వైద్యాధికారి సుజాత**

**సూర్య పెగడపల్లి**



ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం, ఐయితు పల్లి, ఎల్లాపూర్ గ్రామాల్లోని ఉపకేంద్రాలను మంగళవారం జిల్లా వైద్యాధికారి తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఓపి సేవలు, ల్యాబ్, ఫార్మసీ రికార్డులను పరిశీలించి, వైద్య సేవలపై పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సుజాత మాట్లాడుతూ వైద్య కేంద్రంలో అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అవసరమైన మందులను అన్ని అందుబాటులో ఉంచాలని, ప్రసూతి సేవలను ఆస్పత్రిలో మరింత పెంచాలన్నారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రవీందర్, డిపిహెచ్ఎన్ జ్యోతి, మండల వైద్యాధికారి నరేష్, సూపర్వైజర్లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు సివిఆర్ పై అవగాహన కలిగి ఉండాలి

**- డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జాతీయ భద్రత మాసోత్సవాన్ని పురస్కరించు కొని జగిత్యాల రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శ్రీనివాస్ భారీ వాహనాల డ్రైవర్లకు ప్రథమ చికిత్స, సిపిఆర్‌పై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డ్రైవర్లకు ప్రథమ చికిత్సపై కార్డియో పలమనరి రిసాసినేషన్ పై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు ఎంతోమందిని సురక్షిత ప్రాంతాలకు చేరవేస్తారని, అవగాహన కలిగి ఉంటే అనుకోని సంఘటనలు ఎదురై ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రథమ చికిత్స మరియు సిపిఆర్ చేయవచ్చునని తెలిపారు. ఆయన వెంట డాక్టర్ లవకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిటీఓ శ్రీనివాస్, వెంకన్న,ప్రమీల,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వ లక్ష్యం పేదలకు గూడు

**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**సూర్య కోరుట్ల**



అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు స్పష్టం చేశారు. కోరుట్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన 43 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గూడు లేని నిరుపేదలకు గూడు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆ లక్ష్య సాధనలో భాగంగానే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు.ప్రొసీడింగ్ పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. ఇంటి నిర్మాణ పురోగతికి అనుగుణంగా ప్రభుత్వ నిధులు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని వివరించారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కూడా అందలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటివరకు కోరుట్ల పట్టణంలో సుమారు 600 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.ఇంకా అర్హులు ఎవరైనా మిగిలి ఉంటే వారికి కూడా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం మహా జాతర పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మేడారం మహా జాతర పోస్టర్ జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆవిష్కరించారు. సమ్మక్క, సారలమ్మ వన దేవతల మేడారం మహా జాతర జనవరి 28 నుండి 31 వరకు జరగనున్న నేపథ్యంలో దర్శనాలకు వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.జిల్లా నుండి ఆర్.టి.సి బస్‌లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.వన దేవతల దర్శనాలకు వెళ్లే భక్తులు జాగ్రత్తగా వెళ్లి భక్తి శ్రద్ధలతో దేవతల కృప పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి కె. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి 6 లక్షల రూపాయల నిధులు మంజూరు

**- 6 లక్షల రూపాయల ప్రొసీడింగ్ పత్రాన్ని గ్రామస్తులకు అందజేత**

**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**సూర్య కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఎకిన్ పూర్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి 6 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడమే కాకుండా అందుకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాన్ని స్థానిక నాయకులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తుందన్నారు. ఎకిన్ పూర్ గ్రామం కోరుట్ల మున్సిపాలిటీలో విలీనమైన తర్వాత అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుందన్నారు. ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన 6 లక్షల రూపాయల నిధులతో చేపట్టబోయే సిసి రోడ్డు నిర్మాణానికి మంగళవారం కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగింది. కావున రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుతోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ఎకిన్ పూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని ఇస్తాయి

**- జగిత్యాల అర్బన్ ఎంఈవో చంద్రకళ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ఇస్తాయని జగిత్యాల అర్బన్ ఎంఈవో చంద్రకళ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో సీఎం కప్ 2025 జగిత్యాల అర్బన్ మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కప్పు వల్ల ఎంతో మంది క్రీడాకారులు గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు ఎదుగుతున్నారని వారు కొనియాడారు. ఈ పోటీలలో అర్బన్ మండలానికి చెందిన తిప్పన్నపేట, మోతే, ధరూర్, హస్నాబాద్ గ్రామాలలో ఎంపిక కాబడిన క్రీడాకారులు దాదాపుగా 150 మంది పాల్గొన్నారు. ఇక్కడ ఎంపిక కాబడిన వారు తదుపరి నియోజకవర్గ స్థాయిలో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ వి శ్రీనివాస్ తెలిపారు. 28న కోకో, కబడ్డీ, వాలీబాల్‌కు 29 న అథ్లెటిక్స్‌లకు ఎంపిక పోటీలు నిర్వహించబడును అని కావున మున్సిపల్ పరిధిలో సీఎం కప్ కు ఆన్లైన్ చేసుకున్న క్రీడాకా రులు ఉదయం 10 గంటలకు వివేకానంద మినీ స్టేడియంలో హాజరు కావాలని కోరారు. జగిత్యాల మున్సిపల్ సీఎం క్లబ్ సెలక్షన్స్ 28, 29 రోజున వివేకానంద స్టేడియం పాత బస్టాండ్లో ఎంపీక పోటీలు నిర్వహించ బడునన్నారు. ఇందులో పిటిలు రమేష్, కవిత రాణి, అజీజ్, రియాజ్, యమునా ఇతరులు పాల్గొన్నారు.

### ముగిసిన నిరీక్షణ...

# పుర పోరుకు షెడ్యూల్ విడుదల

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 116 మున్సిపాలిటీలు,7 మున్సిపల్ కార్పొరేషన్లలోని 2,996 వార్డులకు ఈ ఎన్నికలు జరగనున్నాయి. సుమారు 52.43 లక్షల మంది ఓటర్లు తమ ప్రతినిధులను ఎన్నుకోనున్నారు. ఇందుకోసం 8203 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు.ఎన్నికల కోడ్ తక్షణమే అమలులోకి వస్తుందని కమిషన్ స్పష్టం చేసింది. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చినందున 50వేల కంటే ఎక్కువ నగదు రవాణా చేసేటప్పుడు తప్పకుండా తగిన



ధృవపత్రాలు చూపించాల్సి ఉంటుంది. పుర పోరుకు షెడ్యూల్ విడుదల కావడంతో ఒక్కసారిగా రాజకీయ వేడి పెరిగింది.రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత జరుగుతున్న కీలక ఎన్నికలు కావడంతో, అధికార పార్టీ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అటు ప్రతిపక్షాలు కూడా పట్టణ ఓటర్ల మద్దతు కూడగట్టేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే ఆయా పార్టీల మద్దతుతో పోటీలో ఉండే వారంతా ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారు.ఎన్నికల నిర్వహణ కోసం సుమారు 45,000 మంది సిబ్బందిని నియమించినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. సమస్యాత్మక ప్రాంతాల్లో వెబ్ కాస్టింగ్, అదనపు పోలీసు బలగాలను మోహరించనున్నారు.నామినేషన్ల స్వీకరణ:జనవరి 28,నామినేషన్ల గడువు:జనవరి 30,నామినేషన్ల పరిశీలన: జనవరి 31,నామినేషన్ల ఉపసంహరణ గడువు: ఫిబ్రవరి 3,పోలింగ్ తేదీ:ఫిబ్రవరి 11(ఒకే దశలో), ఓట్ల లెక్కింపు: ఫిబ్రవరి 13, ఫిబ్రవరి 16: మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ & కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్‌ల ఎన్నిక.

## నూతన వాటర్ ట్యాంక్ నుండి త్రాగునీటి సరఫరా చేయండి

**- సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



తాగునీటి సరఫరా విషయంలో లక్ష్మీ నగర్ ప్లాట్లలోని 650 ఇంటి స్థలాలతో పాటు నూతన లద్నాపూర్ ఫ్లాట్స్‌లోని 550 ఇంటి స్థలాలను కలుపుకొని, నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ నుంచి ఈ ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేయాలని స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు అవసంమైన కార్యాచరణ ప్రణాళికను తయారు చేయాలని కోరారు. మిషన్ భగీరథ గ్రిడ్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అర్షణపల్లి సాయినిత్య తెలిపారు.ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులు వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. సింగరేణి యాజమాన్యం రూ కోటి పది లక్షలతో నిర్మించిన ఐదు లక్షల గ్యాలన్ల వాటర్ ట్యాంక్ వృధాగా ఉంటుందని సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచంద్రరావు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై విచారణ జరిపి తాగునీటి ఎద్దడి తీర్చాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పుణ్ణం మణితేజ, బత్తిని ప్రశాంత్, సూత్రం శ్రీధర్, గుగ్గిళ్ళ సోమయ్య, తాటికొండ మొగిలి, లక్ష్మారెడ్డి, బైరంగుల యాదగిరి, అలవాల రాజయ్య, సూత్రం నరేష్, పులిపాక రాజన్న, ఏకు రవీంద్ర, ఏకు సురేష్, బొగే సతీష్, దేవసాని రాజయ్య, ఎత్తడి నర్సయ్య, ఎండి, మొహిద్, బైరంగుల మంజుల, పద్మతో పాటు కాలనీకి చెందిన పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సస్పెన్షన్ ఎత్తివేత

**సూర్య ముత్తారం**



కాంగ్రెస్ నాయకుల పై సస్పెన్షన్ ఎత్తివేత. గత నెలలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేసిన కాంగ్రెస్ నాయకులను శ్రీధర్ బాబు, శ్రీను బాబు ఆదేశాల మేరకు పార్టీ నుండి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. సస్పెండ్ అయిన నాయకులు కోరగా ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశానుసారం సీతంపేట గ్రామానికి చెందిన కూరాకుల పర్వతాలును, ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన బగ్గని మొగిలి, పోతారం, మచ్చ పేట, మైదంబండ గ్రామాలకు చెందిన నాయకుల పై ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో చేసిన సస్పెన్షన్ను ఎత్తివేసినట్లు, ఈ రోజు నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఒక పట్టణంలో తెలిపారు.

## ఉత్తమ అధికారిని సన్మానించిన జిఎం

**సూర్య-గోదావరిఖని**



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రామగుండం ఏరియా-1 నుంచి ఉత్తమ అధికారిగా ఎంపికై కొత్తగూడెంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని వచ్చిన దేవర శ్రావణ్ కుమార్‌ను మంగళవారం తన చాంబర్‌లో ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ అభినందించారు. సీనియర్ పర్సనల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రావణ్ కుమార్ ఇటీవల జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సంస్థ సీఅండ్ఎండి చేతుల మీదుగా సన్మానం, బహుమతి పొందడం పట్ల అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మర్యాద పూర్వకంగా జిఎంను కలువగా శ్రావణ్ కుమార్ కు సెర్టిఫికేట్ ప్రధానం చేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిడికె-ఓసి5 ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.రమేష్, డీజీఎం (ఫైనాన్స్) ధనలక్ష్మి భాయి, డీజిఎం ఎస్టేట్ కుమార స్వామి, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డివైపియం వేణు, సీనియర్ పివోలు ఫిరోజ్ ఖాన్, హనుమంత రావు, ఎస్టేట్ అధికారి సాంబ శివరావు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు ఏర్పాట్ల పరిశీలన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని హనుమంతునిపేట,తుర్కలమద్దికుంట గ్రామంలోని పెద్ద గుట్ట వద్ద నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరకు కమిటీ సభ్యుల ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేస్తున్న పనులను తహశీల్దార్ రాజయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై మల్లేశంలు పరిశీలించారు.ఈ సందర్భంగా వారిని శాలువ కప్పి సన్మానం చేశారు. అనంతరం అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. జనవరి 28 నుండి 31 వరకు జాతర నిర్వహిస్తున్నట్లు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు వివరించారు. భక్తులు అమ్మవార్ల దర్శనం కోసం ఇబ్బందులు లేకుండా చూడాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపేటలో చైర్మన్ సుధాకర్ రావు, సర్పంచ్ మ్యాడగోని శ్రీనివాస్, ఉప సర్పంచ్ మేకల కుమార్, వైస్ చైర్మన్ కందుల సదయ్య, ఆర్ ఐ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి అశోక్, ధర్మపురి, మాధవరావు, మల్లేశం తుర్కలమద్దికుంటలో చైర్మెన్ ముత్యాల తిరుపతి, సర్పంచ్ గోగు రాజయ్య జాతర కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మల్లేశం ప్రధానకార్యదర్శి శంకరయ్య, సహాయ కార్యదర్శి ముత్యాల జగన్,



కోశాధికారి కనకట్ల స్వామి, కార్యవర్గ సభ్యులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు ప్రాధాన్యం కల్పించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత ఇచ్చి, బీసీలకు అత్యధిక స్థానాలు కేటాయించాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు జాతీయ బిసి నేషనల్ కోఆర్డినేటర్ స్వామి వివేక్ పటేల్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం తెలంగాణ భవన్లో కేటీఆర్‌ను కలిసిన స్వామి పెద్దపల్లి మున్సిపాలిటీలో బీసీ జనాభా అధికంగా ఉన్న నేపథ్యంలో బీసీలకు అత్యధిక స్థానాలు కేటాయించాలని, ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో రాష్టంలోనే పెద్దపల్లి జిల్లాలో బీసీలు అత్యధికముగా గెలిచిన విషయాన్నీ గుర్తు చేసారు. ముఖ్యంగా జనరల్ స్థానంలో సైతం బీసీలకు అవకాశం కల్పిస్తే పెద్దపెల్లి జిల్లాలోని బల్దియాల్లో బీహార్ఎస్ పార్టీ కైవసం చేసుకోవచ్చని కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన కేటీఆర్ బీసీలకు తగిన ప్రాధాన్యం ఇస్తున్నామని, అలాగే రామగుండం కార్పొరేషన్ సహా, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలలో ఎక్కువ స్థానాలు బీసీలకు కేటాయించేలా కృషి చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు స్వామి వివేక్ పటేల్ ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సమిష్టిగా, సమన్వయం చేసుకుంటూ పనిచేసి మెజార్టీ స్థానాల్లో సీట్లు గెలిచి పెద్దపెల్లి జిల్లాలోని మున్సిపాలిటీలపై మరో సారి గులాబీ జెండా ఎగురవేయాలని కేటీఆర్ సూచించినట్లు ఆయన తెలిపారు.

## సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు పూర్తి

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు-లాలపల్లి గ్రామాల శివారులోని పెండ్లిపూర్ గుట్టపై వెలసిన సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకునేం దుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాతర ఏర్పాట్లు పూర్తిస్థాయిలో పూర్తి చేసినట్లు సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ సభ్యులు తెలిపారు.దేవతల గద్దెల చుట్టూ సిమెంట్‌తో సీసీ రోడ్లు నిర్మాణం చేయడంతో పాటు, దుకాణాల కోసం ప్రత్యేక సముదాయాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్లు, తాగునీటి వసతులను కూడా సమగ్రంగా కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలిగేడు గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్, లాలపల్లి గ్రామ సర్పంచ్ వెంకట్ రెడ్డి, సమ్మక్క సారలమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షులు తాటికొండ సాగర్, ఉపాధ్యక్షులు అడ్డగుంట రవి గౌడ్, క్యాషియర్ అమ్ముల కుమార్ యాదవ్, వార్డ్ మెంబర్ పల్లె కార్తిక్, ఎలిగేడు మాజీ ఉపసర్పంచ్ గుడుగుల మహేందర్, కట్ల ప్రకాష్,ముత్కల మల్లేశం,బోయిని సతీష్, మీనుగు శంకర్, కోట శ్రీకాంత్, గడ్డం తిరుపతి రెడ్డి, బాసంపల్లి వినోద్, ముంజంపల్లి రాజేశం, సామ రాజేశ్వర్ రెడ్డి, తాటికొండ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శ

**- మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత**

**సూర్య మంథని రూరల్**



మంథని మండలంలోని చిన్నఓదాల గ్రామానికి చెందిన అక్కపాక రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాలార్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను కలసి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారికి 20కిలోల బియ్యం, 3 వేలు నగదు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ నాగుల శారద, రాజయ్య,మాజీ ఉప సర్పంచ్ లింగాల చిన్న ఆశాలు,వార్డ్ సభ్యులు దువ్వాసి సదయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు లింగాల మల్లేష్,సిద్ధి తిరుపతి,మోతుకూ అశోక్,చిట్టవేణి గణపతి,గెల్లె మల్లయ్య,మిట్ట రాజకుమార్‌లు తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా నియమాలపై డ్రైవర్లు అవగాహన పెంచుకోవాలి

## - ఏసిపి మాధవి

**సూర్య, హుజురాబాద్**



నిత్యం రోడ్లపై వాహనాలు నడిపే డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన పెంచుకోవాలని, అప్పుడే ప్రమాదాలు తగ్గుతాయని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి అన్నారు. మంగళవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం పురస్కరించుకొని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు ఆధ్వర్యంలో డ్రైవర్లకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైవర్లు తమ విధులను నిర్వహించే సమయంలో ప్రశాంతమైన మనసుతో వాహనాలు నడపాలని అన్నారు. మానసిక ఆందోళనలు ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, దీని వల్ల డ్రైవర్ కుటుంబంతో పాటు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ లేక మృతి చెందిన వారి కుటుంబాలు కూడా నష్టపోతాయని అన్నారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని కోరారు. అనంతరం ఎంవిఐ కంచి వేణు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రమాదాల నివారణ తగ్గే విధంగా ప్రభుత్వం జాతీయ భద్రత మాసోత్సవాలను నిర్వహిస్తుందని అన్నారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరు భద్రత నియమాలు పాటించాలని, అప్పుడే కుటుంబాలు సంతోషంగా ఉంటాయని అన్నారు. డ్రైవర్లు తాము వాహనం నడిపే సమయంలో ప్రశాంతమైన మనసుతో పని చేయాలని, గమ్యం తొందరగా చేరుకోవాలని వేగం పెంచితే అనుకోని సంఘటనలు ఎదురై రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని అన్నారు. ఒక వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఎంత చిన్న భిన్నం అవుతుందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపడం వల్ల నష్టం రెండు వైపులా జరుగుతుందని, ఇది ప్రతి ఒక్కరూ గమనించారని ఆయన అన్నారు. అనంతరం హుజురాబాద్ డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలు కాపాడటంలో ప్రాథమిక చికిత్స ప్రాముఖ్యత ఉందన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన మొదటి గంటను 'గోల్డెన్ అవర్' అంటారని, రక్త స్రావాన్ని అదుపు చేయడం వల్ల ప్రాణాన్ని కాపాడవచ్చు అన్నారు. అవసరమైన సమయంలో సిపిఆర్ చేయాల్సి ఉంటుందని సూచించారు. ప్రతి ఒక్క డ్రైవర్ కు సిపిఆర్ ఎలా చేయాలో తెలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, హుజురాబాద్ పట్టణ సిఐ టి. కరుణాకర్, చెల్పూర్ పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, లారీ అసోసియేషన్ అధ్యక్షులు కప్పల రాజయ్య, ఓనర్స్, డ్రైవర్స్, రవాణా శాఖ సిబ్బంది, కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ సురేష్ పాల్గొన్నారు.

# బిజెపితోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యం...

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య, జమ్మికుంట**





జమ్మికుంట మున్సిపాలిటీని బిజెపికి అప్పగిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తామని, పట్టణ రూపు రేఖలు మారుస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. జమ్మికుంట బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలనన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి గత కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిందేమీ లేదని, పట్టణాల అభివృద్ధి వెనుకబాటుకు ఆ రెండు పార్టీలే కారణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ఒక్క పైసా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కేంద్ర ప్రభుత్వ 15 వ ఫైనాన్స్ నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం నేడు మున్సిపల్ ఎలక్షన్స్ నిర్వహిస్తుందన్నారు. 2014 లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం పట్టణాల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషితో జమ్మికుంటలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల మైదానంలో రూ.6.5 కోట్లతో నిధులతో నాలుగు లైన్ల అత్యాధునిక సింథటిక్ ట్రాక్ నిర్మాణం కానుందని, ఇది జమ్మికుంటకే తలమానికంగా మారనుందన్నారు. రైల్వే స్టేషన్‌ను, పట్టణాన్ని అభివృద్ధి పథంలో కి తీసుకురావడానికి తగిన కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ ఇంచార్జి గోలి మసూద్ రెడ్డి, జెడ్ పీస్ మాజీ చైర్మన్ కనుమల గణపతి- విజయ, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుప్పాల రఘు, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, సర్పంచులు కావిడి కుమార్ స్వామి, బైరెడ్డి వెంకట రమణారెడ్డి, పుప్పాల రాజారం వెయ్యి మంది కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.

# సిసి కెమెరాల ప్రారంభం

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను శనివారం ప్రారంభించారు. రూ. 30,000 వ్యయంతో ఈ సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నిధులను కాచాపూర్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్ స్వయంగా విరాళంగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సిసి కెమెరాలను ప్రారంభించి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయంలో భద్రత మరింత మెరుగుపడటంతో పాటు పరిపాలనలో పారదర్శకత పెరుగుతుందని ఆయన అన్నారు. ప్రజలకు సంబంధించిన రికార్డులు, ఆస్తుల రక్షణకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి పనులు నిరంతరంగా కొన సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# ఐదు రోజుల పని దినాన్ని అమలు చేయాలంటూ బ్యాంకు ఉద్యోగుల నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**



బ్యాంకింగ్ వ్యవస్థలో ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలని ఆల్ ఇండియా బ్యాంకింగ్ సమ్మెలో భాగంగా కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ జిల్లా యూనియన్ సభ్యులు బ్యాంక్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు.సహకార కేంద్ర బ్యాంకు సిరిసిల్ల ప్రధాన కార్యాలయం ఎదుట బ్యాంక్ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు.ఆల్ ఇండియా బ్యాంకర్స్ ఇచ్చిన పిలుపుమేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు.దేశవ్యాప్తంగా ఉన్న ఆర్బిఐ,ఎల్ఐసి ఇన్సూరెన్స్ సంస్థలకు భారత ప్రభుత్వం ఐదు రోజుల పని దినాలను ప్రవేశపెట్టిందని,అధిక పని భారంతో పనిచేస్తున్న బ్యాంకింగ్ ఉద్యోగస్తులను భారత ప్రభుత్వం విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం స్పందించి బ్యాంకింగ్ రంగంలో ఐదు రోజుల పని దినాలను ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యుడు ఎస్.కె సైవుద్దిన్,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.




# కుక్కను తప్పించబోయి చెట్టును ఢీకొన్న కారు

- ఒకరు మృతి - నలుగురికి తీవ్ర గాయాలు
- ఆసుపత్రికి తరలించిన స్థానికులు

**సూర్య, తిమ్మాపూర్**






తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ శివారులో సోమవారం అర్ధరాత్రి సమయంలో స్థానిక తాపాల నరసింహా స్వామి ఆలయ సమీపంలో వేగంగా వెళ్తున్న ఓ కారు కుక్కలను తప్పించబోయి కారు అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒకరు మృతి చెందగా, నలుగురికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.మంచిర్యాల జిల్లా సిర్పూర్ కాగాజునగర్ నుంచి మహాత్మా నగర్ లో గల బంధువుల ఇంటికి వస్తున్నా తరుణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సిర్పూర్ కు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.మరో ఐదు నిమిషాలలో ఇంటికి చేరే క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది మృతురాలి అల్లుడు వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కిషన్ కుమార్ కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎల్ఎండి పోలీసులు తెలిపారు.

# కోర్కల్ లో జరిగే సమ్మక్క జాతరకు సర్వం సిద్ధం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామంలో గత 46 సంవత్సరాలుగా సమ్మక్క - సారలమ్మ జాతర మహోత్సవాన్ని అంగరంగా వైభవంగా నిర్వహిస్తున్నామని సమ్మక్క-సారలమ్మ చైర్మన్ కర్ర హరేన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... ఈ సంవత్సరం బుధవారం నుండి ప్రారంభమయ్యే సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి గ్రామాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతరలో సర్వం సిద్ధం చేశామని, జాతర మహోత్సవాన్ని మూడు రోజుల పాటు కోర్కల్ గ్రామంలో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు జాతర కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూదరి రమ్యకృష్ణ, అనిల్ గౌడ్, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# సమ్మక్క జాతర వద్ద వైద్య శిబిరం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద నిర్వహించే సమ్మక్క-సారలమ్మ జాతర వద్ద భక్తుల, ప్రజల సౌకర్యార్థం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు హుజురాబాద్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు అన్నారు. మంగళవారం ఆయన జాతర ప్రదేశంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసే ప్రదేశాన్ని పరిశీలించి పలు సూచనలు, సలహాలు అందించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అనారోగ్యం కలిగిన వెంటనే వారికి మందులు, ఇతర సౌకర్యాలు కల్పించే విధంగా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవఖాన వైద్యురాలు డాక్టర్ జరీనా, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ అసిస్టెంట్ సత్యం తదితరులు పాల్గొన్నారు

# విజేతలకు బహుమతులు అందజేత

- జూలపల్లిలో షటిల్ టోర్నమెంట్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో ఈ నెల 25, 26వ తేదీల్లో కమాన్ పూర్ మండల షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. హోరా హోరీగా జరిగిన షటిల్ టోర్నమెంట్ లో మొదటి విజేతలుగా కమాన్ పూర్ కు చెందిన జంగపల్లి రవి, మేడగొని సాయికిరణ్ టీం, రెండవ విజేత కల్వల రాకేష్, కోలేటి మహేష్ టీం గెలుపొందగా మొదటి విజేతలకు రూ.3000/-, జూలపల్లి గ్రామ ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్, రెండవ విజేతలకు బొల్లపల్లి సందీప్ రూ.2000/- లు అందచేశారు. అలాగే గెలుపొందిన వారికి జూలపల్లి గ్రామానికి చెందిన ఎండి. సర్జిల్ పర్వీజ్ స్మరాకార్ధంగా షీల్డ్ లు వారి తమ్ముడు మరియు మిత్రులు అందజేశారు.

# అన్నదాతల మోటార్ల దొంగలపై ఉక్కుపాదం మోపాలి

**- బీజేపీ కిసాన్ మోర్చా డిమాండ్**

**- ఒకే నెలలో 27 మోటార్ల చోరీతో రైతుల్లో ఆందోళన**

**- బాధిత రైతులను పరామర్శించి ఫిర్యాదు చేసిన బీజేపీ నేతలు**

**సూర్య రామడుగు**



అన్నదాతల పాలిట శాపంగా మారిన కరెంటు మోటార్ల దొంగల ముఠాపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని చోరీకి గురైన మోటార్లను రికవరీ చేయాలని కోరారు.గణతంత్ర దినోత్సవం రోజు రాత్రి రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు మోటార్లను ఎత్తుకెళ్లిన ఘటనపై కృష్ణారెడ్డి తీవ్రంగా స్పందించారు. మంగళవారం ఆయన రైతు నాయకులు మావురం మల్లికార్జున రెడ్డితో కలిసి సంఘటనా స్థలాన్ని సందర్శించారు. బాధిత రైతులు ముదిగంటి కళాధర్ రెడ్డి కేతిరెడ్డి లక్ష్మారెడ్డి నారెడ్డి మధుకర్ రెడ్డి మిర్యాల తిరుపతి రెడ్డి దాసరి యుగంధర్ రెడ్డిలను పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రైతులతో కలిసి రామడుగు ఎస్సై కె.రాజుకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ చొప్పదండి సర్కిల్ పరిధిలో కేవలం ఒకే నెలలో 27 మోటార్లు చోరీకి గురికావడంతో రైతులు ఆందోళన చెందుతు న్నారని అన్నారు.దొంగలను కేవలం "చిల్లర దొంగలు"గా భావించి కఠిన చర్యలకు ఉపక్రమించకపోవడం వల్లే వారి ఆగడాలు పెరుగుతున్నాయని విమర్శించారు. దొంగలతో పాటు దొంగిలించిన రాగి అల్యూమినియం కొనుగోలు చేసే స్క్రాప్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుని వారిపై హిస్టరీ షీట్లు తెరవాలని మోటార్ల దొంగతనాలకు వ్యవస్థీకృత నేరంగా పరిగణించాలని ఆయనడిమాండ్ చేశారు.గత ఏడాది పెద్దకుర్మపల్లెలో నిందితులను పట్టుకున్నప్పటికీ రైతుల మోటార్లను రికవరీ చేయడంలోపోలీసులు విఫలమయ్యారని ఆయన గుర్తుచేశారు.పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ నుండి మొదలుకొని చొప్పదండి జగిత్యాల జిల్లాల వ్యాప్తంగా అంతర్ జిల్లా దొంగల ముఠాలు సంచరిస్తున్నాయని ఆరోపించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ వెంటనే స్పందించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దొంగతనాలను అరికట్టాలని రైతులకు భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాధిత రైతులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డ్ కాలనీలో సమ్మక్క-సారలమ్మ మహాజాతర

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో సమ్మక్క-సారలమ్మ మహాజాతరను ఈ నెల 28 నుంచి 31 వరకు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు సమ్మక్క-సారలమ్మ సంక్షేమ సంఘం నిర్వాహకులు తెలిపారు.ఈ మహాజాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవార్లకు మొక్కులు చెల్లించి దైవకృప పొందాలని వారు కోరారు.ఈ కార్యక్రమానికి హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసులు, భక్తులు హృదయపూర్వకంగా ఆహ్వానించబడ్డారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గత 15 రోజుల క్రితం కర్రె సాయిలు తండ్రి రామయ్య మరణించారు. ఈ విషయాన్ని గమనించిన వివిధ గ్రామాలలోని దాతలు స్పందించి అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో తమ వంతుగా ఆర్థిక సహకారం అందించగా 20వేలు సేకరించారు. మంగళవారం అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు తమ బృందంతో కలిసి మృతుడి కుమారుడు కర్రె ప్రేమ్ సాయి యాదవ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, డాక్టర్ మల్లారెడ్డి (దేశాయిపల్లి), కాంగ్రెస్ నాయకులు దూలం సమ్మయ్య గౌడ్, రాయణవేణి చంద్రయ్య ముదిరాజు, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మల సమ్మయ్య ముదిరాజ్, రాయణవేణి సతీష్ ముదిరాజ్, నిమ్మల శ్రీనివాస్ ముదిరాజ్, కుటుంబ సభ్యులు ప్రేమ్ సాయి, కర్రె నర్సయ్య (హోంగార్డు) తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఎస్పీ పోటీ

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఎస్పీ మీడియా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కోఆర్డినేటర్ దాగిల్ల దయానంద్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థులను బరిలో నిలుపుతున్నామని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, పేద అగ్రవర్ణాల ప్రజలు బీఎస్పీకి ఓటు వేసి కార్పొరేషన్‌ను కైవసం చేసుకునేలా సహకరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ విధానాలను కూడా ఖండించారు.ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ అక్కి బాలకిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహంకాళి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో బంగారు పతకాలు

**సూర్య కరీంనగర్**



అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు ఎస్ఓఎఫ్ నిర్వహించిన అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో బంగారు పతకాలు సాధించడం హర్షణీయమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.నేటి పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ భాషపై పట్టు సాధిస్తే అనేక ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. విద్యార్థులు కఠోర సాధనతో తమ కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు.ఈ ఒలంపియాడ్‌లో సైదా ఝూన్ జహాన్ (5వ తరగతి), సిహెచ్ ప్రజ్ఞసాయి, పి. శాన్వి, ఎస్. విశాల్ (6వ), ఆయేషా, ఏ. అక్షయగ్న రెడ్డి, మొహమ్మద్ అబ్దుల్ అర్హామ్ (7వ), సిహెచ్ విగ్నేష్, పి. శృతి సాగర్ (8వ) బంగారు పతకాలు సాధించారు. విజేతలకు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా చండీహోమం

**- ముగిసిన శైశిర నవరాత్రోత్సవాలు**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో నిర్వహిస్తున్న శైశిర నవరాత్రోత్సవాలు మంగళవారం నిర్వహించిన చండీహోమంతో ముగిసాయి. చండీహోమం, మహా పూర్ణాహుతి, అమ్మవారికి విశేష అలంకరణ, విశేష హారతి, పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, మాజీ కార్పొరేటర్ వంగల శ్రీదేవితో పాటు భక్తులు పాల్గొన్నారు.



## 28న ముంజంపల్లికి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ రాక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ బుధవారం కరీంనగర్ జిల్లాకు రానున్నారు. ఇటీవల కేంద్రం ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు, నిధుల కోత విధించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన దేశవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగానే మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామంలో ఉపాధి కార్మికులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమం పాల్గొంటారని టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.అలాగే ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ తోపాటు పలువురు నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలను పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని డాక్టర్ కవ్వంపల్లి కోరారు.

## రేకుర్తి లో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



రేకుర్తిలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఈవో, పోలీస్ సిబ్బందికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పలుసూచనలు చేసినారు. అమ్మ వాళ్ళకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అకాడమిక్ గైడెన్స్ కమిటీ సభ్యునికి సన్మానం

**సూర్య కరీంనగర్**



ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ రాష్ట్ర అకాడమిక్ గైడెన్స్ కమిటీ సభ్యునిగా నియామకమైన ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన చిట్నేని శ్రీకాంత్ రావుని కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులకు, విద్యావ్యవస్థకు ఏర్పడుతున్న ఇబ్బందులను పరిశీలించి రాష్ట్ర సంఘానికి నివేదించి తద్వారా అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి విద్యావ్యవస్థలో మార్పులకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో PRTU TS కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయిలేని కరుణాకర్ రెడ్డి, మర్రి జైపాల్ రెడ్డి పత్రికా సంపాదక వర్గ సభ్యులు అబ్దుల్ జమీల్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముస్కు తిరుపతిరెడ్డి, మహిపాల్ రెడ్డి సోషల్ మీడియా సభ్యుడు లక్ష్మీనారాయణ సంఘ బాధ్యులు కేతిరి జీవన్ రెడ్డి, ముజీబ్,దొమ్మాట కృష్ణారెడ్డి,అంజద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఉత్తమ అధ్యాపకురాలికి ఘన సన్మానం

**సూర్య కరీంనగర్**




స్థానిక ఆర్ట్స్ జూనియర్ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్న వడ్లూరి ప్రమీల జిల్లా స్థాయి ఉత్తమ అధ్యాపకురాలుగా ఎంపికై జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ప్రశంస పత్రాన్ని,అవార్డును గణతంత్ర దినోత్సవం రోజున స్వీకరించినందున కళాశాల ప్రిన్సిపాల్ వి సత్య వర్ధన్ రావు,సైదాపూర్ కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్ కుమార్, చిగురుమామిడి కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ శర్మ, అధ్యాపక బృందం ఘనంగా సన్మానించడం జరిగినది.

## కరీంనగర్ బస్ స్టేషన్‌లో సమ్మక్క-సారలమ్మ జాతర క్యాంపు ప్రారంభం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్ ఆవరణలో శ్రీ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర క్యాంపును కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి.రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతరకు వెళ్లే ప్రత్యేక ఆర్టీసీ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. కరీంనగర్ రీజియన్‌లోని ఆరు ఆపరేటింగ్ పాయింట్ల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని, మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని తెలిపారు. జాతర క్యాంపులో 24 గంటల పాటు తాగునీరు, మెడికల్ సదుపాయాలు కల్పించామని, భక్తులు సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సులు వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- మంత్రి పొన్నం ప్రభాకర్**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి విస్తరణ పనులను మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి పనులను పరిశీలించారు.పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

# ఈ-పంచాయతీ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి!

## - 4 నెలలుగా వేతనాలు రాక విలవిల... - నేటి నుండి విధుల బహిష్కరణ...

**సూర్య జూలపల్లి**

జిల్లాలో పంచాయతీ శాఖలో సాంకేతిక సమాచార వ్యవస్థలో పని చేస్తున్న ఈ-పంచాయతీ ఆపరేటర్లు నేటి నుంచి విధులు బహిష్కరించి ఫిబ్రవరి 10 వరకు సమస్యలు పరిష్కరించకుంటే 11 ఫిబ్రవరి నుండి సమ్మె చేయనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారికి ఈ పంచాయతీ ఆపరేటర్ల జిల్లా అధ్యక్షులు దొనపాటి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రాలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వానికి మేము దశాబ్ద కాలంగా ఎదురుచూసే ఉద్యోగ భద్రత జీవో వెంటనే జారీ అయ్యే విధంగా నివేదిక పంపాలని కలెక్టర్ ను కోరారు. దశాబ్ద కాలంగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ భద్రత లేకపోగా, కనీస వేతనం అమలు చేయకపోవడంతో శ్రమ దోపిడీకి గురవుతున్నమని గత సంవత్సరం అక్టోబర్ నుండి నేటి వరకు ప్రభుత్వం జీతాలు విడుదల చేయలేదని తక్షణమే జీతాలు విడుదల చేయాలని కోరారు. జిల్లాలో మొత్తం 39 మంది ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్నారు. ఇంటర్?నెట్? వ్యవస్థను వినియోగించుకొని గ్రామ పంచాయతీలను శక్తివంతంగా తయారు చేసి, పారదర్శకత, జవాబుదారి తనాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ-పంచాయతీ కార్యక్రమాన్ని రూపొందించింది. ఇంటర్?నెట్? ఆధారంగా గ్రామ పంచాయతీలలో ప్రజలకు అందిస్తున్న అన్ని రకాల సేవలను కంప్యూటరీకరించేందుకు రాష్ట్రంలో 2014-15 ఆర్థిక సంవత్సరంలో కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటినుండి ఉద్యోగ




భద్రత కల్పించలేదనిజనవరి 2025 నుండి రూ.22750/- కి బదులుగా 19500/- వేతనం ఇస్తూ 3250/-రూ. తగ్గించి జమ చేస్తున్నారు. వేతనం తగ్గించడం వలన ఆర్థికంగా నష్టపోతున్నమని ఆవేదన వ్యక్తం చేశారు.

**- పంచాయతీల అభివృద్ధిలో కీలక పాత్ర**

జిల్లా పరిధిలో పని చేస్తున్న డీపీఎం, కంప్యూటర్ ఆపరేటర్లు పంచాయతీల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఒక్కో ఈ-పంచాయతీ ఆపరేటర్?6 నుంచి 10 గ్రామ పంచాయతీల పనులు చేపడు తున్నారు. ప్రభుత్వానికి అవసం మైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు నివేదికల రూపంలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా అందజేస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు సంబంధించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు సంబంధించిన సమాచారం కంప్యూటరీకరిస్తుంటారు. పల్లె ప్రగతి ,హరితహారం, జనన-మరణ ధ్రువీకరణ, భవన నిర్మాణం,ఆస్తి మార్పిడి,వ్యాపార లైసెన్సులు, గృహలక్ష్మి పథకాలతోపాటు పంచాయతీ, అసెంబ్లీ, పార్లమెంట్? ఎన్నికల పనులు, అలాగే ఈ-గ్రామ్ స్వరాజ్, ప్లాన్ ప్లస్, పీఎఫ్ఎంఎస్, ఆస్తుల జియో ట్యాగింగ్, లోకల్‌గవర్నమెంట్ డైరెక్టరీ, పంచాయతీల ఆదాయ-వ్యయాలను ఎప్పటికప్పుడు కంప్యూటరీ కరిస్తుంటారు. పంచాయతీ కార్యదర్శులు చేసే పనులన్నింటినీ ప్రభుత్వ వెబ్?సైట్లలో నమోదు చేస్తూ పంచాయతీరాజ్ వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నారు. జాతీయ స్థాయి పంచాయతీల అవార్డుల నామినేషన్లకు సంబంధించి ఆన్?లైన్?లో వివరాలు నమోదు చేయడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారు. పంచాయతీరాజ్? వ్యవస్థలో పై అధికారుల సూచనల మేరకు రాత్రి, పగలు తేడా లేకుండా విధులు నిర్వహిస్తున్నారు.

**డిమాండ్లు ఇవీ...**

గత సంవత్సరం అక్టోబర్ నుండి జనవరి 2026 వరకు (4) నెలల జీతాలు విడుదల చేయాలి.
ఈ-పంచాయతీ కంప్యూటర్? ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించి,పేస్కేల్? అమలు చేయాలి.
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్ని వసతులు కల్పించాలి.
జనవరి 2025 నుండి తగ్గించిన రూ.3250/- చెల్లించాలి.
మహిళా ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలి.
ఉద్యోగులందరికీ ఆరోగ్య బీమా కల్పించాలి.
డిసెంబరులో జరిగిన పంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించిన ఒక్కో ఆపరేటరుకు రూ.22 వేలు చెల్లించాలి.

# "వివాదం"లో "సమ్మక్క సారలమ్మ జాతర"

## - తాసిల్దార్ వద్దకు చేరిన పంచాయతీ" - వినతిపత్రం సమర్పించిన సర్పంచ్ గ్రామస్తులు.

## - గౌడ సంఘం వర్సెస్ గ్రామస్తుల మధ్య వివాదం.

## - ఎస్సైరాజు తాసిల్దార్ రాజేశ్వరిలపై ఆరోపణలు గుప్పించిన గ్రామస్తులు.

**సూర్య రామడుగు .**

నేటి నుండి మూడు రోజులపాటు సమ్మక్క సారలమ్మ జాతర రాష్ట్రవ్యాప్తంగా జరగనుంది. ఈ నేపథ్యంలో రామడుగు మండలం కోరుటపల్లి గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు స్థల వివాదంపై గ్రామంలో గౌడ కులస్తులకు గ్రామంలోని ఇతర కుల సంఘాలకు వివాదం మొదలైంది. వివరాలలోకి వెళితే కోరుటపల్లి గ్రామంలో సర్వేనెంబర్ లో 217లో 1.08 గుంటల భూమిని గతంలో గీతా పాలిశ్రామికసహకార సంఘానికి ప్రభుత్వం భూమిని కేటాయించింది. కాగా గత కొద్ది రోజుల క్రితం ఇదే స్థలంలో సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహించేందుకు గౌడ కుల సంఘం సభ్యులు ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో వివాదం మొదలవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. తదనంతరం ఈ స్థల వివాదంపై స్థానిక తహసిల్దార్ రాజేశ్వరికి స్థల విషయం పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఈ స్థల విషయం రెవెన్యూ





అధికారులు తేల్చే వరకు ఇరు వర్గాలు ఎవరు కూడా ఆ భూముల్లోకి పోవద్దని పోలీసులు సూచించారు. కానీ గౌడ కులస్తులు ఈ స్థలంలోకి వెళ్లి ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపి గౌడ కుల సంఘ సభ్యులపై కేసు నమోదు చేశారు. ఈనెల 28 నుండి సమ్మక్క సారలమ్మ జాతరను ఇదే స్థలంలో జరిపించాలని గ్రామ సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ గ్రామస్తులతో కలిసి నిర్ణయించారు.. కానీ గౌడ కులస్తులు మాత్రం ఈ స్థలం ప్రభుత్వం మాకే కేటాయించిందని ఇందులో జాతరను మేమే నిర్వహిస్తామని తెలపడంతో గౌడ కులస్తులకు ఇతర కులస్తులకు వివాదం మొదలైంది. దీంతో జాతరకు సమయం లేకపోవడంతో మంగళవారం రామడుగు మండల తాసిల్దార్ రాజేశ్వరి వద్దకు గ్రామ సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ వివిధ కుల సంఘాలు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని పట్టుబట్టారు. అనంతరం ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ లు మాట్లాడుతూ ఇదే స్థలంలో స్థానిక ఎస్సై కే రాజు సీసీ కెమెరాలను మా గ్రామ పంచాయతీ అనుమతి లేకుండ అమర్చి గౌడ కులస్తులకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఈ సమస్యను పరిష్కరించాలని గతంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన ఎందుకు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గ్రామంలో అన్ని కుల సంఘాలతో కలిసి గ్రామ కమిటీని ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ స్థలంలో సమ్మక్క సారలమ్మ జాతరను ఏర్పాటు చేసి ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిపేలా చూస్తామని అన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో గ్రామస్తులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.. అనంతరం గ్రామంలో తాసిల్దార్ రాజేశ్వరి ఎస్ఐ రాజు వచ్చి ఇరుపక్షాలను పిలిపించి అందరూ కలిసి సమన్వయంగా కలిసి చేసుకోవాలని ఇరుపక్షాలను పిలిచి సమావేశం నిర్వహించారు. కానీ రాత్రి వరకు ఈ సమస్య ఇంకా పరిష్కారం కొలిక్కి రాలేదు.

# కాకతీయ కాలువలో రెండు మృతదేహాలు లభ్యం..

**సూర్య , హుజురాబాద్ (సైదాపూర్)**





సైదాపూర్ మండల పరిధిలోని సోమారం శివారులో ఉన్న కాకతీయ కాలువ ఎస్కేప్ వద్ద ఒక మృతదేహం, వెన్నంపల్లి శివారులో మరో యువకుడి మృతదేహం లభ్యమవడం మండలంలో కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, శంకరపట్నం మండలం కరీంపేట గ్రామానికి చెందిన సాదుల అనిల్ (23) ఈ నెల 25న ప్రమాదవశాత్తు కాకతీయ కాలువలో పడి గల్లంతయ్యాడు. అనిల్ కోసం కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సోమారం ఎస్కేప్ వద్ద చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన కెక్కర్ల వివేక్ మృతదేహం లభ్యమైంది. లభ్యమైన మృతదేహం తమ గ్రామానికి చెందినది కాదని గుర్తించిన కరీంపేట గ్రామస్తులు, అనిల్ కోసం గాలింపును కొన సాగించారు. అనంతరం కొద్ది దూరంలోని వెన్నంపల్లి శివారులో సాదుల అనిల్ మృతదేహం బయటపడింది. ఈ ఘటనతో రెండు కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలన చేపట్టారు. రెండు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రాయికల్ మండల క్లబ్ కార్యదర్శి గా వాసరి రవి ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య రాయికల్**



రాయికల్ మండల క్లబ్ కార్యదర్శి గా వాసరి రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాయికల్ పట్టణం లోని మండల క్లబ్ కల్యాణ మండపం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి క్లబ్ ఎన్నికలు జరిగాయి. ఇట్టి ఎన్నికల్లో సంయుక్త కార్యదర్శి గా చెరుకు మహేశ్వర శర్మ,కోశాధికారిగా చౌడారపు లక్ష్మినారాయణ, క్రీడా కార్యదర్శి గా బత్తిని భూమయ్య,సాంస్కృతిక కార్యదర్శి గా కొత్తపల్లి ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా బొంగోని భూమాగౌడ్, సింగని రమేష్,నీరటి శ్రీనివాస్, బాపురపు నర్సయ్య,కొత్తపల్లి గోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇట్టి ఎన్నికల్లో కమిటీ కన్వీనర్, క్లబ్ ఫౌండర్ మోర హన్మాండ్లు, మాజీ కార్యదర్శి రుక్కుక్లబ్ సీనియర్ నాయకులు కాటిపెల్లి గంగారెడ్డి, గోపి రాజారెడ్డి,ఎద్దండి భూమారెడ్డి, కుంబాల శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల సదాశివా రెడ్డి, కుర్మ మల్లారెడ్డి,పొన్నం రమేష్,దాసరి గంగాధర్,లక్ష్మినారాయణ, సాయిరెడ్డి,శ్రీనివాస్ యాదవ్,మురళి, లింగారెడ్డి,గోపాల్, మోహన్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,మల్లారెడ్డి,ప్రసాద్,స్వామి, జీవన్ రెడ్డి,ఆనందం,క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

మున్సిపల్ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని ఇంచార్జి కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి, మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారని, వాటిలో ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారని మున్సిపల్ కమిషనర్?ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, సహాయార్థం ప్రత్యేక హెల్ప్ డెస్క్?ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఎన్ఓసీ కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. సందర్శనలో మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు ఉన్నారు.



# 5రోజుల బ్యాంకింగ్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని ఉద్యోగుల ధర్నా

**సూర్య కరీంనగర్**

దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకుల్లో 5 రోజుల బ్యాంకింగ్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రధాన డిమాండ్‌తో మంగళవారం కరీంనగర్‌లో అన్ని బ్యాంకుల యూనియన్ల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఉదయం 9 గంటలకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ బిజినెస్ ఆఫీస్ పరిసరాల్లో జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ, ప్రస్తుతం అమలులో ఉన్న 6 రోజుల బ్యాంకింగ్ విధానం వల్ల బ్యాంకు ఉద్యోగులపై పనిభారం అధికమై, శారీరక-మానసిక ఒత్తిడి తీవ్రంగా పెరిగిందని పేర్కొన్నారు. దీని వల్ల ఉద్యోగుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, ప్రజలకు అందించే సేవల నాణ్యతపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని వారు స్పష్టం చేశారు. వక్తలు ఇంకా మాట్లాడుతూ, 5 రోజుల బ్యాంకింగ్ విధానం అమలు చేయడం వల్ల ఉద్యోగుల్లో పని సామర్థ్యం పెరిగి, ప్రజలకు మరింత సమర్థవంతమైన, వేగవంతమైన మరియు




పారదర్శకమైన సేవలు అందించగలమని తెలిపారు. దేశంలోని అనేక ప్రభుత్వ విభాగాలు, ఐటీ సంస్థలు మరియు ఆర్థిక సంస్థలు ఇప్పటికే 5 రోజుల పని విధానాన్ని అమలు చేస్తున్నాయని, అదే విధానాన్ని బ్యాంకింగ్ రంగంలో కూడా ప్రవేశపెట్టడం కాలానుగుణ అవసరమని అన్నారు. అలాగే, డిజిటల్ బ్యాంకింగ్ విస్తరణ, ఆన్?లైన్ సేవలు, ఏటీఎంలు, మొబైల్ బ్యాంకింగ్ వంటి సదుపాయాలు పెరిగిన నేపథ్యంలో, వారంలో ఐదు పని దినాలు ప్రజల అవసరాలకు పూర్తిగా సరిపోతాయని వారు పేర్కొన్నారు. 5 రోజుల బ్యాంకింగ్ అమలుతో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగదని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా సేవలు మరింత సక్రమంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కరీంనగర్ పరిధిలోని శాఖల మేనేజర్లు, యూనియన్ నాయకులు వేణుమాధవ్, రమేష్, ప్రవీణ్ రెడ్డి, మెరుగు ప్రవీణ్, శేఖర్, కిరణ్ ప్రశాంత్, తిరుపతి, జలంధర్ రెడ్డి, కళ్యాణ్, శ్రీనివాస్, అశోక్, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కరీంనగర్ బస్టాండ్ నుంచి గీతా భవన్ సర్కిల్ వరకు బ్యాంకు ఉద్యోగులు నినాదాలు చేస్తూ ర్యాలీగా కదిలారు. ఈ ర్యాలీలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్ఆర్‌బీలు, సహకార బ్యాంకులకు చెందిన ఉద్యోగులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని 5 రోజుల బ్యాంకింగ్ డిమాండ్?కు మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్?ను పరిగణలోకి తీసుకుని, దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకుల్లో 5 రోజుల బ్యాంకింగ్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని నిరసనకారులు గట్టిగా కోరారు.

## మండలంలోని పలువురు ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు ..

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలో వివిధ హోదాలో పనిచేస్తున్న పలువురు ప్రభుత్వ ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగి అవార్డులు దక్కాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ వీరికి ప్రశంసా పత్రాలను అందజేశారు. మల్యాల మండలం విద్యాధికారి జయసింహారావు, వైద్యాధికారి మౌనిక, మల్యాల గ్రామపంచాయతీ కార్యదర్శి సంగేపు శ్రీకాంత్ లు ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందిన వారిలో ఉన్నారు. మండలంలోని ముగ్గురు ఉద్యోగులు ఉత్తమ ఉద్యోగి అవార్డులు పొందడం పట్ల మల్యాల మండలంలోని గ్రామా లు వివిధ పార్టీల అధ్యక్షులు మరియు ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## సమ్మక్క జాతర ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

**సూర్య ఓదెల**

మండలంలోని కొలనూర్ సమ్మక్క సారాలమ్మ జాతర ఏర్పాట్లను రెవెన్యూ, పోలీసు అధికారులు మంగళవారం సాయంత్రం పరిశీలించారు. 28 నుండి 30 వరకు జరగనున్న జాతర ఉత్సవాల సందర్భంగా ఓదెల తాసిల్దార్ ధీరజ్ కుమార్, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, పోత్కపల్లి దీకొండ రమేష్‌తో పాటు సర్పంచ్ కనకయ్య జాతర కమిటీ నిర్వాహకులు మధునయ్య, స్థానిక నాయకులు జాతర చుట్టూ ఏర్పాట్లను పరిశీలించారు. జాతర వచ్చే భక్తుల కు ఇబ్బంది కలగకుండా సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ దీకొండ రమేష్ ద్విచక్ర వాహనంపై జాతర జరిగే చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. జాతర ఆవరణలో పరిశుభ్రతపై స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. మండలంలోని పలువురు జిపి కార్యదర్శులను ప్రత్యేకంగా నియమించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన దాసరి ఉష..

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు బూరుగు సదయ్య గౌడ్ నాలుగు రోజుల క్రితం తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి మరణించిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ దాసరి ఉష మంగళవారం అప్పన్నపేట గ్రామానికి వెళ్లి సదయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి భార్య కవిత, కుమారులు సందీప్, శ్రీనాథ్?లను ఆమె ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఒక పేద గీత కార్మిక కుటుంబానికి జరిగిన ఈ నష్టం పూడ్చలేనిదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కుల వృత్తినే నమ్ముకుని జీవించే గౌడ సోదరులకు ప్రభుత్వం నుండి పూర్తి స్థాయిలో రక్షణ మరియు బీమా సౌకర్యాలు అందాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయ పడ్డారు. బాధితుడి కుటుంబానికి బీసీ జేఏసీ అన్ని విధాలా అండగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బొబ్బిలి లింగయ్య గౌడ్, మిట్టపల్లి శ్రీహరి, లక్మన్, రాజేశం, రాములు, ఎల్లేష్, కొండి సతీష్, మెరుగు సాగర్, కన్నం శ్రావణ్ పాల్గోన్నారు.

## గుండి గ్రామాన్ని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి వనం జగదీశ్వర్.

### - జాతర ఏర్పాట్లను పరిశీలించిన డిపిఓ.

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గుండి లో నేటి నుండి మూడు రోజులపాటు జరగనున్న సమ్మక్క జాతర ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ పరిశీలించారు. అనంతరం రామడుగు మండలం లో ప్రసిద్ధి చెందిన గుండి సమ్మక్క జాతర విశేషాలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుడి ప్రాంగణం లో సమ్మక్క గద్దె వద్ద కొబ్బరి కాయ కొట్టి పారిశుధ్య పనులను జంపన్న వాగును పరిశీలించి లైటింగ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం తాగు నీటి సదుపాయం ఏర్పాటు గురించి అడిగి తెలుసుకుని జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. అనంతరం ఇటీవలే మరణించిన గ్రామ పంచాయతీ సఫాయి కార్మికుడు పోచయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబంలో ఒకరిని గ్రామ పంచాయతీ ఉద్యోగం వచ్చేలా తగిన చర్యలు తీసుకుంటాం అని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రావణ్ కుమార్ గ్రామ సర్పంచ్ గుమ్మడి మల్లేశం పంచాయతి కార్యదర్శి సార్ల శ్రీనివాస్ వార్డు సభ్యులు గౌడ సంఘం అధ్యక్షులు మేడి శ్రీనివాస్ గౌడ్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రీ ప్రైమరీ తరగతి గది ప్రారంభించిన ఎంఈఓ

**సూర్య -ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని ముప్పిరి తోట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ మంజూరు చేసిన ప్రీ ప్రైమరీ స్కూల్‌కు సంబంధించిన తరగతి గదిని మంగళవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్, మండల విద్యాధికారి (ఎంఈఓ), స్కూల్ కాంప్లెక్స్ హెడ్?మాస్టర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతుల ప్రారంభం చిన్నారుల విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, ఇది ఆనందదాయకమైన విషయం అని తెలిపారు. గ్రామంలోని తల్లిదండ్రులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే 2023--2024 విద్యా సంవత్సరంలో పాఠశాల పునఃప్రారంభానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామిడి శైలాజ రెడ్డి, మండల విద్యాధికారి ఏ. నరేంద్ర చారి, స్కూల్ కాంప్లెక్స్ హెడ్?మాస్టర్ జి. దేవేందర్ రావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జెల్లీ ఎల్లమ్మ, ఉప సర్పంచ్ రాయమల్లు, వార్డు సభ్యులు తిరుపతి, రంజిత్, గ్రామ సెక్రటరీ శిరీష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. రామ్మోహన్, ఉపాధ్యాయులు రాజేష్ కుమార్, ప్రీ ప్రైమరీ ఇన్?స్పెక్టర్ మారాం వనిత, ప్రీ ప్రైమరీ ఆయాలు రేచవేని సుజాత, రేచవేని అనిత, అంగన్వాడి టీచర్ పద్మ, ఆయా రాణి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు భరోసా జువ్వాడి నర్సింగరావు

**సూర్య కోరుట్ల**



అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి ప్రజలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటోందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు. కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రూ.14.77 లక్షల విలువైన 36 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. గత రెండేళ్లలో కోరుట్ల నియోజకవర్గానికి సుమారు రూ.5 కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

**సూర్య చొప్పదండి**

చొప్పదండి పట్టణ కేంద్రం లోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్లో స్థానిక సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆదేశాలమేరకు పట్టణం లో అర్హులైన 168 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల మంజూరు పత్రాలను మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆద్వర్యం లో పంపిణీ చేశారు..ఇట్టి కార్యక్రమం లో చొప్పదండి వ్యవసాయ మార్కేట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజనాపురం చందు, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూం రెడ్డి ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్, నాయకులు వొళ్ళల కృష్ణహరి, మునిగాల చందు, నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## శిక్షణ టీచర్లకు ఈఎల్స్ మంజూరు చేయాలి

### - డీఈఓకు తపస్ నేతల వినతి

**సూర్య జగిత్యాల అర్బన్**



ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణలో పాల్గొన్న వారికి ఈఎల్స్ మంజూరు చేయాలనీ తపస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ప్రసాద్ రావు కోరారు. మంగళవారం జగిత్యాల జిల్లా విద్యాధికారికీ తపస్ నేతలు ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్ తదితరులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ 2025 వేసవి సెలవుల్లో ప్రభుత్వం జగిత్యాల జిల్లా ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమం నిర్వహించిందని వారు తెలిపారు. అయితే శిక్షణలో పాల్గొన్న టీచర్లందరికి ఈఎల్స్ మంజూరు చేయాలనీ, ఇట్టి విషయంలో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు చేయాలనీ తపస్ నేతలు డీఈఓ ను కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా బాధ్యులు రఘునందన్, రజినీకాంత్ లున్నారు.

# విమర్శలు మాని.. అభివృద్ధిని గుర్తించండి.

**- శిలాఫలకాలకే పరిమితమైన సీనియర్ నాయకుల అభివృద్ధి. - అభివృద్ధికి అడ్డుపడే వారిని ప్రజలు క్షమించరు.**

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ .**

**సూర్య జగిత్యాల**



సీనియర్ నాయకులు తాను చేస్తున్న అభివృద్ధిని గమనించకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా పనిగట్టుకుని తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ లో గెలిచి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న తనపై సీనియర్ నాయకులు పనికట్టుకొని విమర్శలు చేస్తున్నారని, రాష్ట్రంలోనే అత్యధిక నిధులు 62.5 కోట్లు జగిత్యాలకు మంజూరు అయ్యాయనీ అన్నారు. గత అధికారుల నిర్లక్ష్యంతో జగిత్యాల పట్టణంలో సరైన మాస్టర్ ప్లాన్, లేఅవుట్ లేక ఇష్టారీతిన నిర్మాణాలు చేపట్టారనీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్ ఎల్ గార్డెన్ దగ్గర కనీస రోడ్డు సౌకర్యం కోసం ఒక కోటి రూపాయలతో సీసీ రోడ్డు కు భూమి పూజ చేస్తే సీనియర్ నాయకులు దాన్ని పరిశీలించి కల్వర్టులేదని రోడ్డు వెడల్పు సరిగా వేస్తలేరని విమర్శలు చేసి చివరకు అభివృద్ధికి అడ్డం పడ్డారనీ, ధర్మసముద్రం నుండి చింతకుంట వరకు కాలువలు ఎవరి హయాంలో కబ్జాకు గురైంది ప్రజలందరికీ తెలుసనీ విమర్శ కోసం కాకుండా ప్రజలకు వివరణ కోసం చెప్తున్నా అన్నారు. సీనియర్ నాయకులు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ని పరిశీలించి తనపై విమర్శలు చేయడం తన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. కోరుట్ల, మెట్పల్లి ధర్మపురి ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు ఇంకా పూర్తి కాలేదనీ, రాష్ట్రస్థాయిలో సమస్య ఉండగా జగిత్యాలలో మాత్రమే పూర్తయి ఇక్కడ ప్రారంభించుకున్నామని తెలిపారు. బీట్ బజార్ ప్రాంత రైతులు గంగపుత్రులు,జగిత్యాల రిటైల్ హోల్ సేల్ వ్యాపారస్తులు అందరితో మాట్లాడి జిల్లా స్థాయి అధికారులతో సైతం మార్కెట్ ప్రారంభం గురించి చర్చించడం జరిగిందన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంట్రాక్టర్ కు 9 కోట్ల బకాయిలు పెండింగ్ లో ఉన్నాయనీ , సీనియర్ నాయకులు ఎలాంటి ప్రాథమిక సమాచారం లేకుండా ఇష్టారీతిన విమర్శలు చేస్తూ ప్రభుత్వం పై, తన పై బురద జల్లే ప్రయత్నం చేస్తూ తన హోదాను తానే దిగజార్చుకుంటున్నారనీ , తనపై ఎంతో గౌరవం ఉందన్నారు ఎమ్మెల్యే. యావర్ రోడ్డును ఇప్పటికే 900 మీటర్ల మేర 100 ఫీట్ల వెడల్పు చేయడం జరిగిందనీ , యావర్ రోడ్డు విస్తరణ కు పూర్తిగా కట్టుబడి ఉన్నానని, అసత్య ప్రచారాలు, ఆరోపణలు ప్రజలు నమ్మరన్నారు. చిన్నచిన్న కాంట్రాక్టర్లు పనిచేయడానికి 15 ఫైనాన్స్, జనరల్ ఫండ్ ఉన్నాయనీ యు ఐ డి ఎఫ్ స్కీమ్ నిబంధనల ప్రకారం 5 కోట్ల పైన మాత్రమే కాంట్రాక్టర్ లు టెండర్ వేసుకోవచ్చు అని అన్నారు. రాయికల్, జగిత్యాల పట్టణ అభివృద్ధికి టెండర్ లు ఇంకా ఆన్లైన్లో తెరిచి ఉన్నాయనీ,సీనియర్ నాయకులు దగ్గర వారితో టెండర్ వేయించి ,పనులు పూర్తి చేసి జగిత్యాల అభివృద్ధికి మీ వంతుగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, అడువల జ్యోతి లక్ష్మణ్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గట్టు సతీష్,దామోదర్ రావు,జిలానీ, దుమాల రాజ్ కుమార్, ఆరుముల్ల పవన్, తిరు మలయ్య, సుంకి మహేష్, ప్రసాద్,జగిత్యాల పట్టణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రేపాకలో అమరవీరుల స్థూపం నిర్మాణానికి భాగస్వాములు కావాలి.

**- సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్**

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలో కామ్రేడ్ రొండ్ల మాధవరెడ్డి స్తూపం నిర్మాణానికి గ్రామస్థులు భాగస్వాములు కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ పిలుపునిచ్చారు. మంగళవారం రేపాక గ్రామంలో స్థూప నిర్మాణం కోసం స్థలం పరిశీలించి, కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 1947 మార్చి 14 న హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గుట్టల్లో అమరులైన 12 మందలో 6 గురు మన ఇల్లంతకుంట మండల వాసులే కావడం మనందరికి ఎంతో గర్వ కారణమన్నారు. కామ్రేడ్ రొండ్ల మాధవరెడ్డి జ్ఞాపకార్థం తన స్వ గ్రామం రేపాకలో బారీ స్థూపం నిర్మాణం చేయాలని సిపిఐ పార్టీ నిర్ణ యించిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 14 ఏండ్ల మైనర్ బాలుడు అశ్వమిత్ గౌతమ్ కు,90 శాతం వికలాంగుడైన జి. యన్. సాయి బాబాలాంటి వికలాంగులకు, అమరవీరుల శవాలకు ,స్తూపాలకు ఎందుకు భయపడుతోందో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ప్రశ్నించ డమే నేరంగా పరిగణిస్తూ ప్రజలపై దారుణ మారణ కాండను కొనసాగిస్తున్న పాలకులు ఎంతో కాలం మనుగడ సాదించలేరని ఇలాంటి నియంతలు కాలగర్భంలో కలిసిపోకతప్పదని హెచ్చరించారు. బారత రాజ్యాంగాన్ని కాపాడ ుకోవడమే బారత ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యమన్నారు. రేపాక లో భారీ ఎత్తున నిర్మించే అమరవీరుల స్థూపం కోసం అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందించి, ప్రజా పోరాటాల్లో భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు మంద అనిల్, కడారి రాములు, వండాపెల్లి లక్ష్మణ్, దళిత హక్కుల పోరాట సమితి నాయకురాలు పవిత్ర, రాజశేఖర్ రాజు, నరేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలతో ప్రభుత్వ ఉద్యోగం

**- వీణవంక మండలంలో వెలుగుచూసిన భారీ కుంభకోణం**

**సూర్య, వీణవంక:**



తండ్రి బతికుండగానే చనిపోయినట్లు నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి, తప్పుడు మార్గంలో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించిన కోర్కల్ గ్రామ కార్యదర్శి కొండ అశోక్ బండారం బయటపడింది. దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి, ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే... వీణవంక మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్?లో సామాజిక కార్యకర్త హరీష్ వర్మ అప్పని పలు సంచలన విషయాలను వెల్లడించారు. అశోక్ తండ్రి కొండ రాజయ్య 25-01-2007న పదవి విరమణ పొందారు. అయితే తండ్రి బతికుండగానే ఆయన చనిపోయినట్లు నకిలీ పత్రాలు సృష్టించి, కారుణ్య నియామకం కింద 2008లో అశోక్ ఉద్యోగంలో చేరారని, రికార్డుల ప్రకారం రాజయ్య 4-06-2007న మరణించగా, అశోక్ అంతకుముందే తన తండ్రి చనిపోయినట్లు తప్పుడు ధ్రువీకరణ పత్రాలను సమర్పించి అధికారులను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. ఎటువంటి విచారణ చేయకుండా ఉద్యోగం కల్పించిన అప్పటి ఉన్నతాధికారుల పాత్రపై కూడా విచారణ జరపాలని కార్యకర్తలు కోరారు. ?ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసిన అశోక్?ను వెంటనే విధుల నుండి తొలగించాలని, ఆయనపై చీటింగ్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, ?తప్పుడు పత్రాలను ధృవీకరించిన అధికారులపై కూడా శాఖాపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు కొండ రాజ్ కుమార్, ఉమ్మెత్త శ్రీనివాస్ రెడ్డి, అమ్మ రమేష్, కొండ రవి తదితరులు పాల్గొని, ప్రభుత్వానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య జగిత్యాల ప్రతినిధి**





జగిత్యాల జిల్లా లో మెడికల్ రిప్రజెంటివ్ వార్షిక జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి ఏంఎస్ఆర్యు వర్కింగ్ కమిటీ రాము రిటైర్డ్ సేల్స్ రిప్రజెంటివ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోర్స్ వల్ల మెడికల్ రిప్రెసెంటివ్ లకు అన్యాయం జరుగుతుందని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకున్నారు. అధ్యక్షులుగా కే సునీల్, కార్యదర్శి వి అరవింద్, కోశాధికారి వీ అనిల్,వైస్ ప్రెసిడెంట్ గా కే నవీన్, ఎం శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ టి శ్యాంసుందర్, డి శ్రావణ్ కుమార్ కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమానికి 60 మంది మెడికల్ రిప్రెసెంటివ్స్ పాల్గొన్నారు.

## గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

**సూర్య చందుర్తి**



క్రీడాకారులు గెలుపోటం లను సమానంగా స్వీకరించి, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని మర్రిగడ్డ సర్పంచ్ దూది మనీషా శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గణతంత్ర వేడుకలను సందర్భంగా మండల స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించారు.మంగళవారం నిర్వహించిన ఫైనల్ పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసి కోల్లాసాన్ని పెంపొందించడంతో పాటు,శరీరక బృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని ఉద్దేశంతో క్రీడల నిర్వహణకు కృషి చేశామన్నారు. యువజన సంఘాలు,క్రీడాకారులు మరుగున పడిన గ్రామీణ క్రీడల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు పుల్లూరి సాయి కిరణ్, నాయకులు కత్తి రాము, నరసయ్య, మాజీ ఎంపిటిసి, పుల్లూరి తిరుపతి,క్రీడాకారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్....

**- కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన డాక్టర్ సురంజన్**

**- కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థి గా ప్రచారం పొందిన సురంజన్**

**సూర్య జమ్మికుంట**



ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ సురంజన్ మంగళవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం డాక్టర్ సురంజన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుకున్న స్థాయిలో ఆదరణ లేదని, జమ్మికుంట మున్సిపాలిటీలో గెలిచే అభ్యర్థులే కరువయ్యారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని నమ్మకం ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ నెరవేర్చడం లేదని అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో ఎదురు ఉండదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు రాజేశ్వర్ రావు, పోడేటి రామస్వామి, కేడీసీసీ మాజీ వైస్ చైర్మన్ పింగిళి రమేష్, మాజీ ఎంపీపీ వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు భాస్కర్, దిలీప్,రమేష్ పాల్గొన్నారు. రాజకీయాలకు సంబంధం లేని సురంజన్ ఇటీవలనే కాంగ్రెస్ పార్టీలో చేరారు రోజుల వ్యవది లోనే ఆయన కాంగ్రెస్ ను వదిలి బి ఆర్ఎస్ పార్టీలో చేరడం ప్రజల్లో చర్చనీయమైంది

## ఏడిఏ ను సన్మానించిన కలవచర్ల సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని ఇంద్రాణి ఎంటర్ప్రైజెస్ షాప్ ను ఏడిఏ ఆంజనిమిశ్ర సందర్శించారు. మహిళా సాధికారత గురించి సలహాలు అందచేశారు. మహిళలకు ఉపాధి కల్పిస్తున్నందుకు రేండ్ల శారదకుమారస్వామి కి అభినందించారు. సర్పంచ్ పదవి పొందినందుకు రేండ్ల శారదకుమారస్వామి ని శాలువాతో సన్మానించారు. అలాగే ఏడిఏ ఆంజనిమిశ్ర ను శాలువాతో రేండ్ల శారదకుమారస్వామి సన్మానించారు.

# లక్ష్మీ నగర్ సమస్యల పరిష్కారానికి అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

## - సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై చర్యలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లద్నాపూర్ (లక్ష్మీ నగర్) ప్లాట్ లలో సమస్యల పరిష్కారానికి అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన చేసి సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లద్నాపూర్ ప్లాట్లు (లక్ష్మీ నగర్) అభివృద్ధికి సంబంధించి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల సింగరేణి ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివిరావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచం దర్ రావులు కలిసి లక్ష్మీ నగర్‌లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. ఈ నేపథ్యంలో ఇటీవల జిల్లా కలెక్టర్ లక్ష్మీ నగర్ కాలనీలో స్వయంగా పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం ఈ నెల 21న బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివిరావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావు



లతో కలిసి లక్ష్మీ నగర్ అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుదీకరణ, డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి సరఫరా వంటి ప్రధాన సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు పలు శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలిస్తు న్నారు. అందులో భాగం గా మంగళ వారం పంచాయతీ రాజ్ శాఖ జిల్లా ఈఈ టి. శంకర్, రామగిరి పంచాయతీ రాజ్ శాఖ ఏ.ఈ వరలక్ష్మి, మిషన్ భగీరథ గ్రిడ్ ఆర్డ బ్యూవెన్ ఏఈ సాయి నిత్య లక్ష్మీ నగర్ ప్లాట్లను సందర్శించి సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఈ సంద ర్భంగా స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావులు కాలనీలో నెలకొన్న సమస్య లను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. లక్ష్మీ నగర్ ప్లాట్స్‌లో మొత్తం 650 ఇంటి స్థలాలు ఉండటంతో, కాలనీ మొత్తం పరిధిలో పూర్తిస్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన అంచనా వ్యయాన్ని సిద్ధం చేసి సమర్పించాలని పంచాయతీ రాజ్ శాఖ ఈఈ టి.శంకర్, ఏఈ వరలక్ష్మికు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. లక్ష్మీనగర్?లో మౌలిక వసతుల కల్పనకు తీసుకుంటున్న ఈ చర్యలతో త్వరలోనే కాలనీ అభివృద్ధి వేగవంతం కానుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్ర్రమంలో ఉప సర్పంచ్?తో పాటు వార్డు సభ్యులు పుణ్ణం మణితేజ, బత్తిని ప్రశాంత్, సూత్రం శ్రీధర్, గుగ్గిళ్ళ సోమయ్య, తాటికొండ మొగిలి, లక్ష్మారెడ్డి, బైరంగుల యాదగిరి, అలవాల రాజయ్య, సూత్రం నరేష్, పులిపాక రాజన్న, ఏకు రవీంద్ర, ఏకు సురేష్, బొగే సతీష్, దేవసాని రాజయ్య, ఎత్తడి నర్సయ్య, ఎండి, మొహిద్, బైరంగుల మంజుల, పద్మతో పాటు కాలనీకి చెందిన పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిర్వీర్యానికి బిజెపి కుట్ర

**సూర్య, హుజురాబాద్ రూరల్**



పేదల ఆకలి బాధ చూడలేక కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మార్గదర్శకాలు మార్చడం ద్వారా ఆ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, జిల్లా అబ్జర్వర్ నమిండ్ల శ్రీనివాస్, టిపిసిసి అబ్జర్వర్ మహమ్మద్ గౌస్ లు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా పథకం గ్రామాల్లోని ప్రజలకు ఎంత ఉపయోగపడుతుందో ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంతకు ముందు యూపిఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పూర్తిస్థాయిలో ఉపాధి హామీ కేంద్రం నుండి ఇచ్చే నిధులు ఇచ్చేవని, ఇప్పుడు రాష్ట్రాలపై భారం మోపడానికి చూస్తుందని, తద్వారా పథకం నిర్వీర్యం చేయడానికి బిజెపి పార్టీ చూస్తుందని, కాంగ్రెస్ పార్టీ నాయకులపై కోపం ఉంటే మమ్మల్ని అనాలి కానీ ఇలా పథకం నిర్వీర్యం చేయడం సరైన పద్ధతి కాదని, వెంటనే ఉపసంహరించుకుని యధావిధిగా కొనసాగాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సింగరేణిలో కారుణ్య నియామకాల సాధన టిబిజికెఎస్ తోనే సాధ్యం

## - ఘనంగా యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు - టిబిజికెఎస్ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల సాధన టిబిజికెఎస్ యూనియన్ తోనే సాధ్యమైందని ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య అన్నారు. ఆర్జీ-3 అండ్ ఏపీఏ డివిజన్ లలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం 24 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఏరియా ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో అన్ని గనులలో మరియు యూనియన్ కార్యాలయంలో యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య మాట్లాడుతూ 2014లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అప్పటివరకు పెండింగ్ లో ఉన్న 3400 మందికి ఒకే దఫా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత టీబీజీకేఎస్ యూనియన్ దే అని, 1998లో అప్పుడున్న జాతీయ కార్మిక సంఘాలు డిపెండెంట్ ఉద్యోగాలను కాలరాస్తే తిరిగి 2017 లో కారుణ్య నియామకాల పేరుతో తీసుకొచ్చిన ఘనత కూడా అప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం, టీబీజీకేఎస్ దే అని, మ్యాచింగ్ గ్రాంట్, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, రూ.10 లక్షల



వడ్డీ లేని రుణాన్ని, రెండు అదనపు పీహెచ్డీలను, ఉద్యోగస్తుల క్వాటర్లలో ఫ్రీ ఏసీ కనెక్షన్, ఉద్యోగుల పిల్లలకు కంపెనీ హాస్పిటల్ లో రెండో కాన్పు ఇలాంటివి చెప్పుకుంటూ పోతే 70 కి పైగా హక్కులను సాధించిన ఘనత టీబీజీకెఎస్ యూనియన్ దే అని కొనియాడారు. ఇప్పుడు గెలిచిన యూనియన్ అని చెప్పుకుంటున్న ఏఐటీయూసీ ఎన్నడూ లేని విధంగా ఉద్యోగస్తులను డిస్మిస్ చేయడం, 150 మస్టర్లు చేయని ఉద్యోగస్తులకు ఛార్జ్ షీట్లను, ఐదు సంవత్సరాల ట్రాన్స్ఫర్ పాలసీని ఇలా కొత్తగా సర్కులర్ల ను తీసుకురావడం లాంటి కార్యక్రమాలు తీసుకు రావడంతో పాటు, గత 23-24 సంవత్సరంలో వచ్చిన లాభాల నుండి రూ.2000 కోట్లను మరియు 2024-25 సంవత్సరంలో వచ్చిన లాభాల నుంచి రూ.4 వేల కోట్లను పక్కకు పెట్టి ఇప్పటివరకు ఒక్క డంపర్ గానీ, ఒక డోజర్ ని గానీ ఒక్క కొత్త మైన్ ను గాని ప్రారంభం చేయకుండా రూ.6000 కోట్లను ఇప్పుడున్న ప్రభుత్వం దారి మళ్ళిస్తే ఇప్పుడున్న గెలిచిన యూనియన్ చూస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతుందన్నారు. రాబోయే యూనియన్ ఎలక్షన్ లో టిటీబీజీకేఎస్ యూనియన్ ని గెలిపించినట్లయితే ఇటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టే బలమైన యూనియన్ మన టీబీజీకేఎస్ యూనియన్ నే కొనియాడారు. ఈ కార్యక్రమాలలో నాయకులు పింగిలి సంపత్ రెడ్డి, గిటుకు శ్రీనివాస్, అల్లం తిరుపతి, సైన్ల సత్యనారాయణ, వేముల రవిశంకర్, దేవ శ్రీనివాస్, చిప్ప సురేష్, పాశం శ్రీనివాస్ రెడ్డి, వీరగోని సంతోష్, భోగం పూర్ణాకర్, శ్రీకాంత్ రావు, చంద్రశేఖర్, పోతరాజు రవి, వివి గౌడ్, మాదాసు చంద్రయ్య, తిప్పారపు తేజ కుమార్, పూసాల శేఖర్, కొప్పుల సురేష్, గట్టు శ్రీనివాస్, పొన్నం సదానందం, శివశంకర్, రాములు, బుద్ధి ఉదయ్, నరసింహారావు, అశోక్, కార్యకర్తలు, ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమ్మక్క- సారలమ్మను దర్శించిన విద్యుత్ శాఖ ఏడి

**సూర్య - ఎలిగేడు**

ఎలిగేడు--లాలపల్లి గ్రామాల శివారులోని పెండ్లిపూర్ గుట్టపై వెలసిన సమ్మక్క సారలమ్మ దేవతలను విద్యుత్ శాఖ ఏడి పసుల రామస్వామి, ఏఈ పెల్లి సంపత్ కుమార్ రెడ్డి, సబ్ ఇంజనీర్లు ఆజ్మార్ నవీన్, అనిల్ గౌడ్?లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవతలకు టెంకాయలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏడి రామస్వామి మాట్లాడుతూ, సమ్మక్క సారలమ్మ జాతరకు అవసరమైన అన్ని వసతులు చక్కగా ఏర్పాటు చేసినట్లు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మాట్లాడుతూ ప్రస్తుతం సమ్మక్క గుడి వద్ద త్రీ ఫేజ్ విద్యుత్ సదుపాయం ఉన్నప్పటికీ, జాతర సమయంలో మాత్రమే విద్యుత్ అందుతోందని, శాశ్వతంగా టూ ఫేజ్ విద్యుత్ సరఫరా కల్పించాలని ఏడి గారిని కోరారు.స్పందించిన ఏడి రామస్వామి తప్పకుండా అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షులు తాటికొండ సాగర్, ఉపాధ్యక్షులు అడ్డగుంట రవి గౌడ్, క్యాషియర్ అమ్ముల కుమార్ యాదవ్, వార్డ్ మెంబర్ పల్లె కార్తిక్, ఎలిగేడు మాజీ ఉపసర్పంచ్ గుడుగుల మహేందర్, కట్ల ప్రకాష్, ముత్యల మల్లేశం, బోయిని సతీష్, మీనుగు శంకర్, కోట శ్రీకాంత్, గడ్డం తిరుపతి రెడ్డి, బాసంపల్లి వినోద్, ముంజంపల్లి రాజేశం, సామ రాజేశ్వర్ రెడ్డి, తాటికొండ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క - సారలమ్మ జాతరలో చట్టానికి అతీతంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

## - పరిశీలించిన ఏసిపి మాధవి

**సూర్య, వీణవంక**

సమ్మక్క - సారలమ్మ జాతరలో చట్టానికి అతీతంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని ఏసిపి మాధవి హెచ్చరించారు. మంగళవారం వీణవంక మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న సమ్మక్క - సారలమ్మ జాతరలను హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ జాతర పేరుతో గందరగోళం,



మద్యం సేవనం, అసాంఘిక కార్యకలాపాలు, ట్రాఫిక్ అడ్డంకులు సృష్టిస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని ఆయన కఠినంగా హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యంగా ముందస్తుగా భారీ బందోబస్తు, ప్రత్యేక పోలీస్ బృందాలు, నిఘా చర్యలు అమలు చేస్తున్నామని తెలిపారు. జాతరను అడ్డుపెట్టుకుని అవాంఛనీయ ఘటనలకు పాల్పడే వారిని ముందుగానే గుర్తించి అదుపులోకి తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించి జాతరను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీసుల సూచనలు అతిక్రమిస్తే ఎలాంటి సడలింపులు ఉండవని హెచ్చరించారు. వారి వెంట వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుని అభినందించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య,రాయికల**



దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రెండవ స్థానం సాధించిన ఉపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అభినందించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 23 వరకు నిర్వహించిన దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జగిత్యాల జిల్లా రాయికల్ మండల కుమ్మరి పెల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కడకుంట్ల అభయ్ రాజ్ తయారుచేసిన సూపర్ సైన్స్ కిట్ ఉపాధ్యాయ బోధనోపకరణాల విభాగంలో ప్రదర్శనకు ద్వితీయ బహుమతి లభించింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యా ప్రసాద్ అభయ్ రాజును అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము,పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిన్ పెల్లి ఆనంద్ రావు,యాళ్ళ అమరాథ్ రెడ్డి,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్,రాయికల్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంతడుపుల గంగరాజం,రాపర్తి నరసయ్య,జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ పాల్గొన్నారు.

# మల్కపేటలో మద్యపాన నిషేధం

## - జీపీ పాలకవర్గం తీర్మానం

**సూర్య, కోనరావుపేట:**

కోనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామంలో మద్యపానం నిషేధించినట్లు గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేశారు. మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సభను నిర్వహించి గ్రామంలో ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలిపారు. గ్రామంలో మద్యం విక్రయించిన వారికి రూ.50వేల జరిమానా విధించనున్నట్లు పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం మద్యం నిషేధం తీర్మాణం చేయడంపట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# సిరిసిల్లాను అభివృద్ధి పరిచిన కేటీఆర్ కి అండగా నిలవాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన కేటీ రామారావుకు సిరిసిల్ల ప్రజలంతా అండగా నిలవాలని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రచారం లో భారత రాష్ట్ర సమితి పార్టీ దూసుకుపో తుందని ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాక ముందు నుండి పార్టీ ఆశావాహులు తమ వార్డులలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ఈ నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 17 వ వార్డు గాంధీనగర్ లో అవార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయగా టేస్కాస్ చైర్మన్




కొండూరు రవీందర్రావు,మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ తుల ఉమా,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,సీనియర్ నాయకులు గూడూరు ప్రవీణ్,చీటీ నర్సింగరావు,పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,వార్డ్ ఇంచార్జ్ గుగ్గిల అంజయ్య పాల్గొని పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పది సంవత్సరాల క్రితం సిరిసిల్ల మున్సిపాలిటీ ఏ విధంగా ఉండేదో ఇప్పుడు ఏ విధంగా ఉందో ప్రజలంతా గమనించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న పట్టణంలో ఒక్క అభివృద్ధి పనినీ చేపట్టలేదని అన్నారు.పనిచేసే నాయకునికి అండగా నిలవాలని సిరిసిల్ల మున్సిపాలిటీ 5 వేల కోట్లతో అభివృద్ధి పరిచిన కేటీఆర్ కు ప్రజలంతా అండగా నిల్వాలని పిలుపునిచ్చారు.రానున్న మున్సిపాలిటీలో టిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి మున్సిపల్ పై పార్టీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు.420 అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు.

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెంచికల్‌పేట్ గ్రామంలో నిర్వహించనున్న సమ్మక్క-- సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని కమాన్?పూర్ ఎంపీడీఓ ప్రియాంక, ఎంపీఓ సౌమ్య లు అన్నారు. పెంచికల్‌పేట్ గ్రామంలో నిర్వహించనున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను కమాన్‌పూర్ ఎంపీడీఓ ప్రియాంక, ఎంపీఓ సౌమ్య మంగళవారం నాడు పరిశీలించారు. ఈ జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, రహదారులు, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలపై సంబంధిత అధికారులకు కమిటీ సభ్యులు సూచనలు చేశారు. ప్రత్యేకంగా పారిశుద్ధ్య నిర్వహణ పై దృష్టి సారించి, చెత్త తొలగింపు, మరుగుదొడ్ల ఏర్పాటు సక్రమంగా చేయాలని ఆదేశించారు. అలాగే జాతర సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులు శాంతియుతంగా జాతరను నిర్వహించుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ సభ్యులు, గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భద్రత పాటించండి.. క్షేమంగా వెళ్ళండి..

### - కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్

**సూర్య, సెంటినరీ కాలనీ**

వాహనదారులు రోడ్డు భద్రత పాటించి ఇంటికి క్షేమంగా వెళ్లాలని ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. మంగళవారం కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల శ్రీ సమ్మక్క సాలమ్మ జాతర ప్రాంగణంలో ప్రజలకు అవగాహన సదస్సును సర్పంచ్ జంగిలి పోచాలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కొట్టే ప్రసాద్ మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్సై కొట్టే ప్రసాద్ సూచించారు. . ఈ సందర్భంగా రోడ్డు భద్రత పాటించి ప్రమాదాలు నివారించే బాధ్యత ప్రతి వాహనదారునిపై ఉందని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. శనివారం"అరేవ్ అలీవ్ "కార్యక్రమంలో గుండారంలో నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు



ప్రభుత్వం ఎన్నో అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్ఐ అన్నారు. . వాహనదారులు రోడ్డు భద్రత పాటించినప్పుడే వాహనాలు ప్రమాదాలకు గురి కావని అన్నారు. ప్రమాదాలకు కారణం మద్యం సేవించి వాహనాలు నడపడం అతి వేగంగా వెళ్లడం ముఖ్య కారణమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ పెట్టుకోవాలని అలాగే కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. చాలామంది రోడ్డు భద్రత పాటించడం లేదని దీంతో ఎదురుగా వచ్చే వారికి సైతం ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయని అన్నారు. మొబైల్ మాట్లాడుతూ నడపడం ప్రమాదకరమని సూచించారు. తమపై కుటుంబ సభ్యులు ఎంతో ఆధారపడి ఉంటారని వాహనంపై వెళ్లేటప్పుడు తగు సూచనలు పాటించి జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏ ఎస్ ఐ ఖలీల్ ఖాన్ దాసి , శ్రీనివాస్ , గ్రామ ఉప సర్పంచ్ రాజేందర్, సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ పిడుగు శంకర్, వైస్ చైర్మన్ జంగిలి కనకయ్య, వార్డు సభ్యులు పిడుగు సదయ్య(ఎల్ ఐ సి) తో పాటు పిడుగు స్వామి , రఫిక్ గుండ నరసయ్య, వడ్లకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మీ ఆశీర్వాదమే నా బలం...నల్ల శ్రావణ్

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ 20వ వార్డు అభ్యర్థిగా నల్ల శ్రావణ్ పోటీ చేయనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.20వ వార్డులో గత తొమ్మిది సంవత్సరాలుగా గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల తరపున ప్రశ్నిస్తూ అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతూ వార్డు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాని తెలిపారు.అర్హులైన వారికి మొదటి జాబితాలోనే ఇందిరమ్మ ఇళ్లను,రేషన్ కార్డులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించేలా చర్యలు చేపట్టడంతో పాటు తన దృష్టికి వచ్చిన అనేక ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం ప్రజలను వెంటే ఉన్నానని తెలిపారు.నేను ఒక నాయకుడిగా కాకుండా మీలో ఒకడిగా మీ తమ్ముడిగా ప్రజల మధ్య ఉంటూ సేవ చేస్తానని పేర్కొన్నారు.ప్రజల ఆశీర్వాదంతో 20వ వార్డు అభ్యర్థిగా పుర పోరులో నిలబడుతున్నానని తనకు ఒక అవకాశం ఇస్తే తాను ఏమిటో నిరూపిస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు.అధికారం కోసం కాదు,ప్రజా సేవ చేయాలనే తపనతోనే ప్రజల ముందుకు వస్తున్నానని,నన్ను మనస్ఫూర్తి గా ఒకసారి అవకాశం ఇస్తూ ఆశీర్వదించగలరని కోరారు.




## విద్యుత్ సమస్యలపై సమాచారం ఇవ్వండి.

### - ఎన్పీడీసీఎల్ ఏఈ నల్ల అశోక్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**

విద్యుత్ సమస్యలు ఉన్నచో తమకు సమాచారం ఇవ్వాలని కమాన్ పూర్ ఎన్పిడిసిఎల్ ఏఈ నల్ల అశోక్ కుమార్ కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాబాట తో విద్యుత్ సమస్యలకు చెక్ పెట్టడం జరుగుతుందని గ్రామాల్లో ఏదైనా విద్యుత్ ఉన్నచో వాటిని పరిష్కరించేందుకే ప్రభుత్వం ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించడం అశోక్ కుమార్ అన్నారు. శనివారం రొంపి కుంట గ్రామ సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్ అధ్యక్షతన విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. రొంపి కుంట గ్రామంలో ఐరన్ విద్యుత్ పోలులను విరిగిన కరెంట్ స్తంభాలను తో పాటు వివిధ సమస్యలను గ్రామంలో తిరుగుతూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఏదైనా విద్యుత్ సమస్య ఉన్నచో అధికారులకు తెలియజేయాలని కోరారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసుకొని త్వరిత గతిన సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఏదైనా విద్యుత్ బిల్లుల సమస్య ఉన్నచో తమకు సమాచారం ఇవ్వాలని ఏఈ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ సిరిపల్లి కృష్ణ , లైన్ ఇన్స్పెక్టర్ కాసుల రవి, ఉప సర్పంచ్ ముత్యం శ్యామ్ గౌడ్, మాజీ సర్పంచ్ కటకం రవీందర్, మాజీ ఎంపీటీసీ కటకం నారాయణ, వార్డ్ మెంబర్ కొండి అనిల్ ,లైన్మెన్ గురుముట్ల శ్రీధర్, కోల నరస గౌడ్ కమ్మగోని మల్లయ్య, లైన్ మెన్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఎఫ్ ఇండస్ట్రీ ఆఫ్ తెలంగాణ ఫోక్ క్రికెట్ టోర్నమెంట్ 2026

**సూర్య, వేములవాడ**




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ఐటీఎఫ్ కళాకారులతో ఫిబ్రవరి మూడు, నాలుగు, ఐదవ తేదీల్లో క్రికెట్ పోటీలు, ఇండస్ట్రీ ఆఫ్ తెలంగాణ ఫోక్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వేములవాడలో నిర్వహించబోతున్నారు.ఇండస్ట్రీ ఆఫ్ తెలంగాణ ఫోక్ ఫౌండర్ మెంబర్ మారం ప్రవీణ్ కుమార్ (పప్పీ హీరో) మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఐటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా యూట్యూబ్ తల్లి గూగుల్ అమ్మ బోనాలు కార్యక్రమాన్ని నిర్వహించే వాళ్ళం అన్నారు. ఈ సంవత్సరం మున్సిపల్ ఎలక్షన్లో అందరికీ కళాకారులకు ముఖ్యమే కాబట్టి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించుకొని జోడు బోనాలతో బద్దిపోచమ్మకు కార్యక్రమాన్ని నిర్వహించుకొంటామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఇన్చార్జిలుగా మహమ్మద్ రఫీక్ ని, పి ఎల్ రెడ్డిని, రంగు అనిల్ ని ఇన్చార్జిలుగా ఆర్గనైజర్లుగా కత్తెరపాక శ్రీనివాస్, శీలం విజయ్ యాదవ్ గార్లను, గంగా శ్రీకాంత్ లను నియమించారు. మూడు, నాలుగు, ఐదు తేదీల్లో ఇండస్ట్రీ ఆఫ్ తెలంగాణ ఫోక్ ఆవిర్భావ దినోత్సవాలు క్రికెట్ టోర్నమెంట్ తో పాటు యూట్యూబ్ తల్లి గూగుల్ అమ్మ జోడు బోనాలతో సక్సెస్ చేసుకుంటామని తెలియజేశారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు సర్వం సిద్ధం..

### - నేటి నుండి ఈ నెల 31 వరకు జాతర.

### - ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ నిర్వాహకులు..

**సూర్య రామడుగు**



ఆదివాసీలకు కొలువైన సమ్మక్క సారలమ్మ జాతర నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగాప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో రామడుగు మండలంలో గుండి గోపాల రావుపేట తిరుమలాపూర్ రామడుగు షానగర్ వెలిచాల గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతర ఆలయ కమిటీ నిర్వాహకులు నిర్వహించనున్నారు.. బుధవారం సారలమ్మ దేవత గురువారం సమ్మక్క దేవత శుక్రవారం మొక్కులు చెల్లించుట శనివారం అమ్మవార్లు వన ప్రవేశం చేయనున్నారు.ఈజాతర ఉత్సవాలకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జాతర ఉత్సవాల భక్తుల కోసం మౌలిక వసతులు మంచినీరు మరుగుదొడ్లు విద్యుత్తు లైట్లు రవాణా వంటి సౌకర్యాలను పూర్తి ఏర్పాట్లు చేశామని గౌడ సంఘం అధ్యక్షులు మేడి శ్రీనివాస్ గౌడ్ ఏగోలపు కొమురయ్య గౌడ్ గోపాలరావుపేట తిరుమలాపూర్ గుండి రామడుగు సర్పంచులు ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డిమోడీ రవీందర్ గుమ్మడి మల్లేశం ఎండి మోయిజ్ లు తెలిపారు.

## తాగునీటి సమస్య ఉన్నచో తమ దృష్టికి తేవాలి

### - ఎంపీడీవో సాధినేని ప్రియాంక

**సూర్య, సెంటినరీ కాలనీ**

గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్నచో తమ దృష్టికి తేవాలి అని ఎంపీడీవో సాధినేని ప్రియాంక కోరారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్ ను గ్రామంలో ఏదైనా తాగునీటి సమస్య ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్న ఆయా గ్రామాల సర్పంచులు గాని, కార్యదర్శులు గానీ తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. రానున్న ఎండాకాలంలో నీటి ఎద్దులు లేకుండా చూసుకునే బాధ్యత ఆయా గ్రామాల కార్యదర్శులపై ఉందని ఆమె పేర్కొన్నారు. ఆయా గ్రామాల కార్యదర్శులు సర్పంచ్లు ఎప్పటికప్పుడు నీటి సమస్య ఆయా గ్రామాల్లో తెలుసుకోవాలని సూచించారు. ఆమె వెంట ఎంపీఓ సౌమ్య సర్పంచ్ జంగిలి పోచాలు, ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్ ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి పద్మశాలీలు అండగా ఉండాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సిరిసిల్ల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు వెల్దండి దేవదాస్, దూస వినయ్,గౌడరాజు పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్,నాయకులు మండల సత్యం,గోవిందు రవి,ఆడెపు భాస్కర్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.రాష్ట్ర ప్రభుత్వ విప్?,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్,నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వశీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరడం జరిగిందన్నారు. 10 సంవత్సరాల పరిపాలనలో ప్రజలకు న్యాయం జరగలేదని ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమ దృష్టిలో ఉంచుకొని ప్రజాపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో



కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉండాలని పద్మశాలి సంఘం నాయకులను కోరారు.సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ కొందరి చేతిలో కాకుండా అందరి చేతిలో ఉండే విధంగా చేశామని అన్నారు. మునిసిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిలకు ఎందుకు ఓటు వేయాలో చెప్పాలన్నారు. గతంలో బిఆర్ఎస్ కు బిజెపికి అవకాశాలను ఇచ్చారు. ప్రస్తుతం కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వాలని కోరారు. 70 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ప్రజలందరికీ అందరికీ తెలుసన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్ బకాయిలు ఉంచిన బిఆర్ఎస్ కు ఓటు వేయాలా.. ఏ మాత్రం పరిశ్రమ గురించి మాట్లాడని బిజెపికి ఓటు వేయాలా అని ఒక్కసారి ఆలోచించండని ప్రశ్నించారు. 300 కోట్లు సిరిసిల్ల పద్మశాలీల బకాయిలను కేటీఆర్ ఎందుకు తీర్చలేదో సమాధానం చెప్పాలన్నారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా బిఆర్ఎస్ పార్టీ వెనుకంజలోనే ఉందన్నారు.సిరిసిల్ల మున్సిపల్ ను కాంగ్రెస్ కైవసం చేసుకునేందుకు ఆసాములు,యజమానులు,కార్మికులు సహకరించాలని కోరారు.మీ నుండి ఒక నాయకుడిని మున్సిపల్ చైర్మన్ పదవి కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వారిని నేరుగా ముఖ్యమంత్రి ప్రక్కన కూర్చోబెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప రెడ్డి,పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,గడ్డం నరసయ్య, ఆడెపు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ జిల్లా సాధనకై ప్రజా సంఘాల నిరసన... ర్యాలీ

## - నిరసనతో స్తంభించిన ట్రాఫిక్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్‌ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలనే డిమాండ్‌తో నియోజకవర్గ కేంద్రంలో ఉద్యమం మళ్లీ రాజుకుంది. హుజురాబాద్ జిల్లా సాధన జేఏసి పిలుపు మేరకు మంగళవారం హుజురాబాద్ పట్టణంలో భారీ ర్యాలీ, ఆందోళన నిర్వహించారు. కెమిస్ట్ - డ్రగ్గిస్ట్ అసోసియేషన్, శ్రీ విగ్నేశ్వర ఆర్ఎంపి - పిఎంపి ల అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బస్సు డిపో చౌరస్తాలోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నుంచి భారీ ర్యాలీ తీస్తూ సైదాపూర్ చౌరస్తా మీదుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చౌరస్తా వరకు సంఘాల సభ్యులు "హుజురాబాద్ జిల్లా - మన హక్కు" అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రధాన రహదారి పై ఆందోళన జరిపారు. వారి ఆందోళనతో వరంగల్ - కరీంనగర్ జాతీయ రహదారిపై రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ సందర్భంగా జిల్లా సాధన జేఏసి కన్వీనర్ భీమోజు సదానందం మాట్లాడుతూ హుజురాబాద్ కంటే జనాభా, వైశాల్యం, భౌగోళిక విస్తీర్ణంలో చిన్నవైన ప్రాంతాలను జిల్లాలుగా ప్రకటించినా అన్ని అర్హతలున్న హుజురాబాద్‌ను పట్టించుకోలేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త జిల్లాల ప్రక్షాళన చేపట్టనున్న నేపథ్యంలో వెంటనే హుజురాబాద్‌ను జిల్లాగా ప్రకటించాలని, ఈ జిల్లాకు భారత మాజీ ప్రధాని, పివి నరసింహారావు పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా సాధన కోసం చేపట్టిన నిరసనతో ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు ఇబ్బంది పడటంతో టౌన్ సిఐ కరుణాకర్ ఆందోళన చేస్తున్న వారికి నచ్చజెప్పి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో నిరసనకారులు శాంతించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్, డ్రగ్గిస్ట్ నాయకులు కర్ర పాపిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేశం, ఆర్ఎంపి, పిఎంపిల మండల అధ్యక్షుడు కందగట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిలకమారి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు అడ్డగట్ల కృష్ణమూర్తి, కొలిపాక జగదీష్, మంచికట్ల సదానందం, పిట్ట శ్రీనివాస్, ఇప్పనపల్లి శ్రీనివాస్, జేఏసి నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిపి పోడిశెట్టి వెంకటరాజం, వేల్పుల రత్నం, చందుపట్ల జనార్ధన్, వేల్పుల ప్రభాకర్, వెంకటేష్, సందెల వెంకన్న, సొల్లు సారయ్య, సాదుల రవీందర్ బాబు, ఆర్ఎంపిలు, పిఎంపిలు, కెమిస్ట్, అండ్ డ్రగ్గిస్ట్ నాయకులు పాల్గొన్నారు.



# కండే మల్లయ్య నేత్రదానం మానవత్వానికి నిదర్శనం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన కండే మల్లయ్య సోమవారం మృతి చెందారు. వారి భార్య గట్టమ్మ, కుమారులు గట్టయ్య, పోచం, రవి కుటుంబ సభ్యులు నిర్ణయం మేరకు నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చి లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమ ణారెడ్డికి సమాచారం అందించారు. లయన్స్ క్లబ్ ఆఫ్-సెంటినరీకాలనీ, సదాశయ ఫౌండేషన్ వారి సహకారంతో క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో ఎల్.వి. ప్రసాద్ టెక్నీషియన్ ప్రదీప్ కుమార్ నేత్రదానం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ, మానవత్వానికి ప్రతీక అయిన నేత్రదానం ద్వారా మరెన్నో జీవితాలకు వెలుగు నింపవచ్చని పేర్కొంటూ, కండే మల్లయ్య కుటుంబ సభ్యుల గొప్ప నిర్ణయాన్ని అభినందించారు.

# ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, రాయికల్**



ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఇందులో అధ్యక్షునిగా చెలిమెల మల్లేశం,ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దుగ్యాల రమాపతిరావు, కోశాధికారిగా గంట్యాల ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ షాకీర్, సామల్ల మహేష్, సంయుక్త కార్యదర్శిగా పడాల రమేష్, సాంస్కృతిక కార్యదర్శిగా బెక్కం సుధాకర్, గౌరవ అధ్యక్షునిగా మాలావత్ వెంకటేష్ మరియు కార్యవర్గ సభ్యులుగా మామిడి రాజు, బొమ్మ కంటి అనిల్, తిరుమల శంకర్ గంగుల శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ పాత్రికేయులు చింత కుంట సాయి కుమార్, యాచమనేని కిరణ్ బాబు, సయ్యద్ రసూల్ పాత్రికేయులు పాలేపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు ఆటంకం

## - కలిగించిన వారిపై చర్యలు తప్పవు - రామడుగు ఎస్సై రాజు

**సూర్య రామడుగు**

రామడుగు మండలంలోని కోరటపల్లి గ్రామంలో సమ్మక్క-సారలమ్మ దేవుని విష యమై గత కొంతకాలంగా గ్రామస్థుల మధ్య అపోహలు ఏర్పడగా ఇట్టి విషయమం పైన శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు గతంలోనే పలుమార్లు రామడుగు ఎస్.ఐ రాజు రెవెన్యూ శాఖ తరపున మండల రెవెన్యూ అధికారి తహసిల్దార్ గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ చట్టాన్ని అతిక్రమించకుండా శాంతియుతంగా వ్యవహరించాలని స్పష్టంగా సూచనలు చేశారు.దీనివల్ల గ్రామంలో ప్రజా శాంతి భద్రతలకు ముప్పు ఏర్పడే పరిస్థితి తలెత్తినందున ముందస్తు జాగ్రత్త చర్యగా కోరటపల్లి గ్రామ పరిధిలో మంగళవారం నుంచి BNSS సెక్షన్ 163 (పూర్వపు జతీూజ సెక్షన్ 144) అమలు చేయబడినది ఆంక్షల కాలంలో చట్టాన్ని ఉల్లంఘిం చినట్లయితే సంబంధిత నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దుదాం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం గుండారం గ్రామాన్ని చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దుదామని సర్పంచ్ జంగిలి పోచాలు, ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్ అన్నారు. గుండారం గ్రామంలో గత వారం రోజులుగా స్పెషల్ పారిశుధ్య పనులు గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గుండారంలోని వివిధ వాడల్లో పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య పనులను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పోచాలు మాట్లాడుతూ గ్రామంలో మురికి కాలువల్లో ఎటువంటి చెత్తాచెదారం వేయకుండా నిర్దేశించిన ప్రాంతంలోనే చెత్త వేయాలని కోరారు. తమ ఇండ్ల వద్ద ఎటువంటి నీరు విలువ ఉండకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిదని పేర్కొన్నారు.గుండారం గ్రామంలోని అన్ని మురికి కాలువల్లో పేర్కొన్న చెత్త చెదాన్ని పూర్తిస్థాయిలో తొలగించడం జరిగిందని ప్రత్యేకంగా పరిశుద్ధ కార్మికులను పెట్టి మురికి కాలువలను తీయించడం జరిగిందని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన డాక్టర్ సురంజన్

## - కాంగ్రెస్ పార్టీకి షాక్

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ సురంజన్ మంగళవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీకి పెద్ద షాక్ తగిలింది. హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంప్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ సురంజన్ కు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం డాక్టర్ సురంజన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో అనుకున్న స్థాయిలో ఆదరణ లేదని, జమ్మికుంట మున్సిపాలిటీలో గెలిచే అభ్యర్థులే కరువయ్యారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని నమ్మకం ఉండడంతో గులాబీ పార్టీలో చేరానని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలన్ని రెండు సంవత్సరాలు గడిచినప్పటికి నెరవేర్చడం లేదని అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో ఎదురు ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి, కేడిసిసి బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ పింగిళి రమేష్, మాజీ ఎంపిపి వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు భాస్కర్, దిలీప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంపై కేంద్రం కుట్ర...

## - లక్ష్మక్కపల్లిలో కాంగ్రెస్ నిరసన...!

**సూర్య, వీణవంక**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం లో తీసుకువచ్చిన మార్పులను నిరసిస్తూ, వీణవంక మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం జరిగింది. ఉపాధి హామీ పథకానికి పేరు మార్చడాన్ని, నూతన మార్గదర్శకాల పేరుతో పథకాన్ని నిర్వీర్యం చేయడాన్ని నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షులు, కరీంనగర్ జిల్లా అబ్జర్వర్ నమిండ్ల శ్రీనివాస్, మరో అబ్జర్వర్ మహమ్మద్ గౌస్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే పాత పథకాలను తీసివేయడం తప్ప కొత్తగా సాధించిందేమి లేదని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ, గ్రామంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. పేద ప్రజల బతుకుదెరువుకు ఆధారమైన ఈ పథకంపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఈ నిరసనలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు నామిని విజయేందర్, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, నాయకులు సతీష్ గౌడ్, సాహెబ్ హుస్సేన్, రాకేష్ రెడ్డి, అందే శ్రీమతి కుమార్, ఎల్లారెడ్డి, ఐలయ్య యాదవ్, జడల శ్రీకాంత్, మ్యాక శ్రీనివాస్, శంకర్, వీరయ్య, మండల గట్టయ్య తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

